



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

మంగళవారం, జూలై 22, 2025

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-




## కలెక్టర్లు కదలాల్సిందే!

**జిల్లాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాల్సిందే : సీఎం రేవంత్**

**ఉదయం 7 గంటల నుంచే క్షేత్రస్థాయిలో పర్యటించాలి**

**కలెక్టర్ల కార్యాచరణపై సీఎస్ రోజూ ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలి**

**వర్షాకాలం సమస్యల పరిష్కారానికి రూ.కోటి చొప్పున**

**వర్షాలు, పంటల సాగు, వ్యాధులు, రేషన్‌కార్డుల పంపిణీపై సమీక్ష**

హైదరాబాద్: కలెక్టర్లు ఆయా జిల్లాల పరిధిలో ఆకస్మిక తనిఖీలు జరపాల్సిందేనని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ప్రతిరోజు ఉదయం ఏడు గంటల నుంచే క్షేత్రస్థాయి పర్యటనలకు వెళ్లాలని చెప్పారు. తద్వారా మిగతా అధికారులు కూడా అప్రమత్తమవుతారని సూచించారు. కలెక్టర్లతో పాటు ఇతర ఐఏఎస్‌లు, అదనపు కలెక్టర్లు కూడా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుంచి జిల్లా ఆసుపత్రుల వరకు, వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో ఆకస్మికంగా తనిఖీలు చేయాలని ఆదేశించారు. కలెక్టర్ల కార్యాచరణకు సంబంధించి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ప్రతిరోజూ ప్రభుత్వానికి నివేదిక అందించాలని చెప్పారు. సీఎంఓలోని ఒక్కో అధికారికి రెండేసి ఉమ్మడి జిల్లాల బాధ్యతలు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. వర్షాకాలంలో ఎదురయ్యే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు వీలుగా కలెక్టర్ల ఖాతాలో కోటి రూపాయలు చొప్పున అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలో కురుస్తున్న వర్షాలు, వానాకాలం పంటల సాగు, సీజనల్‌వ్యాధులపై అప్రమత్తత, రేషన్‌కార్డుల పంపిణీలో పురోగతి తదితర అంశాలపై సోమవారం ఆయన జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై అధికారులకు సీఎం దిశా నిర్దేశం చేశారు.

**అజాగ్రత్తగా ఉంటే ఉపేక్షించేది లేదు..**

'వర్షాల నేపథ్యంలో జిల్లాల పరిధిలో సాగునీటి ప్రాజెక్టులు, చెరువులు, కుంటల నీటిని జాగ్రత్తగా ఒడిసి పట్టుకోవాలి. జూలై, ఆగస్టు నెలల్లో కురిసే వర్షాలతో జిల్లా కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలి. రైతులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి. వాతావరణ శాఖ అందించే వర్ష సూచనలపై కనీసం మూడు గంటల ముందే రైతులు, ప్రజలను అప్రమత్తం చేసే వీలుంది. ఈ విషయంలో కలెక్టర్లు బాధ్యత వహించాలి. వర్షాల కారణంగా ఎలాంటి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలి. పిడుగు పాటు మరణాలను నమోదు చేస్తే భవిష్యత్తులో వారికి ప్రభుత్వ పరంగా సాయం అందించే వీలుంటుంది. వర్షాల సమయంలో జీహెచ్ఎంసీ పరిధిలో ట్రాఫిక్ ఇబ్బందులు తీవ్రంగా ఉన్నాయి. ఈ పరిస్థితిని అధిగమించేందుకు అన్ని విభాగాలు మరింత సమర్థంగా పని చేయాలి. ఎలాంటి

(మిగతా 2వ పేజీలో)



## తొలిరోజే రచ్చ

**పహల్గామ్ దాడి, ఆపరేషన్ సిందూర్‌పై చర్చకు విపక్షం పట్టు**

**అధికార, విపక్ష సభ్యుల నినాదాలతో సభలో గందరగోళం లోక్‌సభలో**

**వాయిదాల పర్వం వచ్చే వారం ఆపరేషన్ సిందూర్‌పై చర్చకు కేంద్రం**

**సంసిద్ధత ఆపరేషన్ సిందూర్‌తో మేకిన్ ఇండియా ప్రాముఖ్యత**

**ప్రపంచానికి తెలిసివచ్చింది : ప్రధాని మోడీ విపక్షనేత హోదా ఉన్నా..**

**సభలో మాట్లాడనివ్వటం లేదు ప్రభుత్వంపై రాహుల్ ధ్వజం**

న్యూఢిల్లీ:పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు సో మవారం వాయిదాల పర్వంతో ఆరంభం అయిం ది. ఆపరేషన్ సింధూర ఇతర విషయాలపై తక్షణ చర్చకు ప్రతిపక్షాలు తొలిరోజున పట్టుపట్టాయి. దీనితో లోక్‌సభ పలు మార్లు వాయిదా పడి, నాలుగోసారి ఈ రోజుకు అర్ధాంతరంగా ముగిసింది. నె ల రోజుల వర్షాకాల సమావేశాలు సోమవారం ఆ రంభం అయ్యాయి. లోక్‌సభ ఆరంభం కాగానే వి పక్షాలు చర్చకు పట్టుపట్టాయి. అధికార , విపక్ష సభ్యుల మధ్య పరస్పర కేకలు, నిరసనలతో గందరగోళం నెలకొంది. దేశ భద్రత విషయాలపై జాతి కి ప్రభుత్వం నుంచి సభ ద్వారా వివరణ అవసరం అని ప్రతిపక్షాలు తెలిపాయి. వెంటనే ఆపరేషన్ సింధూర్‌పై చర్చకు అనుమతి కావాలని కోరాయి. నాలుగోసారి సభ కొలువు దీరిన తరువాత సభాధ్యక్ష స్థానంలో ఉన్నన దిలీప్ సైకియా ప్రతిపక్షాలకు సభ సజావుగా సాగేలా చూడాలని పదేపదే విజ్ఞప్తి చేశారు. గోవా అసెంబ్లీ స్థానాల సర్దుబాటు ప్రక్రియ బిల్లు ప్రవేశపెట్టేందుకు సహకరించాలని

(మిగతా 2వ పేజీలో)



## ఉపరాష్ట్రపతి పదవికి ధన్‌ఖడ్ రాజీనామా



## బిసిలకు 42% రిజర్వేషన్లు ఇస్తామని మోసం చేశారు: రామచందర్‌రావు



## కేరళ మాజీ సీఎం శంకరన్ అచ్యుతానంద కన్నుమూత

## సినీ తారలకు ఈడీ పిలుపు



**బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్‌లో పాల్గొన్న రానా దగ్గుబాటి, విజయ్ దేవరకొండ, ప్రకాశ్‌రాజ్, మంచు లక్ష్మిలకు నోటీసులు**

**అందరికీ సమన్లు జారీ చేసిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్**

హైదరాబాద్: ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేసిన కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దర్యాప్తు ముమ్మరం చేసింది. ఈ యాప్‌లను ప్రమోట్ చేసిన సెలబ్రెటీలను విచారించేయిదుకు అధికారులు సిద్ధమవుతున్నారు. తేదీల వారీగా సినీతారలకు విచారణకు షెడ్యూల్ ఖరారు చేసింది. ఈ మేరకు

(మిగతా 2వ పేజీలో)

## 22 నిమిషాల్లోనే పాక్ ఉగ్రస్థావరాలను భూ స్థాపితం చేశాం: ప్రధాని మోడీ



22 నిమిషాల్లోనే పాక్‌లో ఉగ్రస్థావరాలను మట్టుబెట్టామని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అన్నారు. సోమవారం నుంచి పార్లమెంట్ వర్షాకాలం సమావేశాలు ప్రారంభం సందర్భంగా.. పార్లమెంటు ప్రాంగణంలో ప్రధాని మాట్లాడారు. తొలిసారి ఆపరేషన్ సిందూర్ గురించి పలు విషయాలను పంచుకున్నారు. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతిస్పందనగా.. పాకిస్థాన్ ఉగ్రస్థావరాలను మన ఆర్మీ భూ స్థాపితం చేసిందని చెప్పారు. మేడిన్ ఇండియా ఆయుధాలతో ఆపరేషన్ సిందూర్ నిర్వహించామని.. ఆ ఆయుధాలు

(మిగతా 2వ పేజీలో)

## అన్నవరం దేవేందర్‌కు దాశరథి పురస్కారం

**నేడు రవీంద్రభారతిలో సీఎం రేవంత్ చేతుల మీదుగా ప్రదానం**



హైదరాబాద్ : దాశరథి కృష్ణమాచార్య పురస్కారానికి కవి, కాలమిస్టు అన్నవరం దేవేందర్ పేరును ప్రభుత్వం ఖరారు చేసింది. ఈ మేరకు సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం పోతారం గ్రామానికి చెందిన దేవేందర్ తెలంగాణ పదాలతో ఆకట్టుకునే రీతిలో రచనలు చేస్తారన్న గుర్తింపు ఉంది. పంచాయతీరాజ్ శాఖలో ఉద్యోగం చేస్తూనే రచనావ్యాసంగాన్ని కొనసాగించారు. తెలంగాణ సాహిత్యానికి ఆయన చేసిన సేవలకు గాను ప్రభుత్వం ఈ ఏడాది ప్రతిష్టాత్మక దాశరథి కృష్ణమాచార్య పురస్కారానికి ఎంపిక చేసింది. ఆయన్ను రూ. 1,01,116 నగదు పురస్కారం, శాలువ, జ్ఞాపికతో సత్కరించనుంది. మంగళవారం రవీంద్రభారతిలో జరిగే కృష్ణమాచార్య జయంతి కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని దేవేందర్‌కు అందచేస్తారు.

**నిఖార్సయిన తెలంగాణ కవి**

తెలంగాణ యాస..పల్లెభాషలో దేవేందర్ రచనలు ఉంటా యి. ఆయన కవిత సంపుటాలకు తెలంగాణ పదాలతోనే పేర్లు

(మిగతా 2వ పేజీలో)



## రాజకీయ యుద్ధాల్లో.. మిమ్మల్ని ఎందుకు వాడుతున్నారు?

**ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దుర్వినియోగమవుతోంది**

**కర్ణాటక సీఎం సిద్ధరామయ్య భార్యకు సమన్ల అంశంలో హైకోర్టు నిర్ణయాన్ని సమర్థించిన సుప్రీం**

**హైకోర్టు తీర్పును సవాల్‌చేసిన కేంద్రాన్ని తప్పుబట్టిన ధర్మాసనం**

**ఈడీ పిటిషన్‌ను కొట్టేసిన సుప్రీంకోర్టు**

# కలెక్టర్లు కదలాల్సిందే!



విపత్కర పరిస్థితులు వచ్చినా ఎదుర్కొనేలా జీహెచ్ఎంసీతో పాటు పోలీస్, ట్రాఫిక్ విభాగాలు, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, హైడ్రా అధ్వర్యంలోని 150 టీమ్‌లు వెంటనే రంగంలోకి దిగాలి. అజాగ్రత్తగా ఉంటే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు..' అని ముఖ్యమంత్రి హెచ్చరించారు.

**అంటు వ్యాధుల పట్ల అప్రమత్తత అవసరం**

'వర్షాకాలంలో డెంగీతో పాటు సీజనల్ జ్వరాలు, అంటు వ్యాధులు ప్రబలకుండా వైద్య ఆరోగ్య శాఖ జాగ్రత్తలు తీసుకోవాలి. గిరిజన ప్రాంతాలు, ఏజెన్సీ ఏరియాలు, మారుమూల ప్రాంతాల్లో ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలి. పీహెచ్‌సీలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు ఎప్పుడూ అందుబాటులో ఉండాలి. పశువులకు సంబంధించి వెటర్నరీ విభాగం అప్రమత్తంగా ఉండాలి.

**యూరియా పక్కదారి పడుతోంది..**

కృష్ణా బేసిన్ పరిధిలో ఇప్పటికే కొన్ని ప్రాజెక్టుల కింద నీటి విడుదల మొదలైంది. త్వరలోనే నాగార్జునసాగర్ నీటిని కూడా విడుదల చేస్తాం. గోదావరి పరిధిలో వర్షాలు తక్కువగా ఉన్నందున కొంత ఆలస్యమవుతుంది. సబ్సిడీతో కూడిన యూరియా పూర్తిగా రైతులకు మాత్రమే చెందాలి. కానీ 20 నుంచి 25 శాతం యూరియా పక్కదారి పడుతున్నట్లు తెలిసింది. యూరియాను డీజిల్‌లో పొగను తగ్గించడానికి వాడుతున్నట్లు తెలిసింది. ఇతర వ్యాపార అవసరాలకు కూడా యూరియాను మళ్లిస్తున్నట్లు ఇటీవల కేంద్రమంత్రి హెచ్చరించారు. దీనిపై అధికారులు అప్రమత్తంగా ఉండాలి. ఈ సీజన్‌లో ఆగస్టు వరకు అవసరమైనంత యూరియా అందుబాటులో ఉంది. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. యూరియా నిల్వ వివరాలను డీలర్లు, షాపుల వద్ద బోర్డుపై ప్రదర్శించాలి. అధికారులు బ్లాక్‌మార్కెట్‌ను అరికట్టాలి. నిల్వల వివరాలు ఆన్‌లైన్‌లో ఉండేలా చర్యలు తీసుకోవాలి. అన్నిచోట్ల డీలర్ల వద్ద, షాపుల వద్ద ఇద్దరు అధికారులు, ఇద్దరు పోలీసులను అందుబాటులో ఉంచాలి. ఎరువులకు సంబంధించి టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేసి రైతుల నుంచి ఫిర్యాదులు స్వీకరించాలి..' అని సీఎం ఆదేశించారు.

**కార్డుల పంపిణీలో మంత్రులు, కలెక్టర్లు పాల్గొనాలి**

'కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం విజయవంతంగా ప్రారంభమైంది. రాష్ట్రంలో దాదాపు 7 లక్షల కొత్త కార్డుల పంపిణీకి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. దీంతో దాదాపు 31 లక్షల కుటుంబ సభ్యులు లబ్ధి పొందుతారు. రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ. ప్రస్తుతం రాష్ట్రంలో 96.95 లక్షల కార్డులతో 3.10 కోట్ల మంది సన్న బియ్యం తీసుకుంటున్నారు. పేదలకు సన్న బియ్యం అందించే ఈ రేషన్ కార్డుల పంపిణీని రాష్ట్రమంతటా ఘనంగా నిర్వహించాలి. ఈ నెల 25వ తేదీ నుంచి ఆగస్టు 10వ తేదీ వరకు అన్ని మండల కేంద్రాల్లో అధికారికంగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం చేపట్టాలి. జిల్లా ఇన్‌చార్జి మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు ఈ కొత్త కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనాలి. డిజిటల్ కార్డులు రావడానికి ఆలస్యం అవుతుంది కాబట్టి ప్రింటెండ్ కార్డుల ద్వారా ప్రతి మండలంలో నిర్వహించే ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు కూడా పాల్గొనాలి. జిల్లాలో ఉన్న ప్రతి నియోజకవర్గంలో కనీసం ఒకచోట జిల్లా ఇన్‌చార్జి మంత్రి పాల్గొనాలి..' అని ముఖ్యమంత్రి ఆదేశించారు. మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, సీతక్క, వివేక్ వెంకటస్వామి, వాకిటి శ్రీహరి, సీఎస్ కె.రామకృష్ణారావు తదితరులు వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. కొత్తగూడెం నుంచి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఖమ్మం నుంచి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కూడా పాల్గొన్నారు.

# తొలిరోజే రచ్చ



కోరారు. అయితే ప్రతిపక్షాలు పట్టించుకోలేదు. ఉ గ్రవాద దాడి తదనంతర ఆపరేషన్ సింధూర్ పరిణామాలలోని నిజానిజాలు వెలుగులోకి రావల్సి ఉందని ప్రతిపక్షాలు స్పష్టం చేశాయి. దీనితో సభ వాయిదా పడింది. స్పీకర్ అనుమతించే అన్ని విషయాలపై సమగ్ర చర్చ ఉంటుందని, ప్రతిపక్షాలు సహకరించాలని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తె లిపారు. ఏ విషయంపై అయినా ప్రభుత్వం సుదీర్ఘ చర్చలకు సిద్ధంగా ఉందని ప్రతిపక్షాలకు హామీ ఇచ్చారు. అన్ని ప్రశ్నలకు సమాధానాలు దొరుకుతాయని, ముందు సభ సజావుగా సాగేలా చూడాలని తెలిపారు. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజూ కూడా ఇదే విధమైన ప్రకటన వెలువరించారు. బిజినెస్ అడ్వయిజరీ కమిటీ (బిఎసి) సమావేశంలో అంగీకారం కుదిరే అన్ని అంశాలపై చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, దీని మేరకే సభ కార్యక్రమాలు నిర్ణీత రీతిలో సజావుగా సాగుతాయని వివరించారు. అయితే ఈ దశలో సభ్యులు చాలా మంది తమ స్థానాల నుంచి వెల్‌లోకి వెళ్లారు. వారంతా తమ స్థానాలకు వెళ్లాలని సభాధ్యక్ష స్థానంలో ఉన్న జగదాంబిక పాల్ విజ్ఞప్తి చేశారు. ప్రజలు అంతా కూడా పార్లమెంట్ సెషన్‌ను గమనిస్తున్నారని, ప్రజా ప్రతినిధుల పనితీరు ఏ విధంగా ఉందనేది గుర్తించారని చెప్పారు. ప్రభుత్వం అన్ని విషయాలపై మాట్లాడేందుకు సిద్ధంగా ఉందనేది , ప్రతిపక్షాలు సభ సాగకుండా చేయాలనే రీతిన వ్యవహరిస్తున్నది అందరికీ తెలిసిపోయిందని వ్యాఖ్యానించారు. ఇప్పటికైనా ప్రతిపక్ష నేత హోదాలో ఉన్న రాహుల్ గాంధీ తమ వారిని వెనకకు రప్పించాల్సి ఉందని తెలిపారు.

**గోల చేయాలనుకుంటే బయలకు వెళ్లండి : స్పీకర్**

సోమవారం ఉదయం 11 గంటలకు ఉభయ సభలు ప్రారంభం అయ్యాయి. సంతాప ప్రస్తావనల తరువాత ప్రతిపక్షాలు వెంటనే ఆపరేషన్ సింధూర్ అంశాన్ని ప్రస్తావించాయి, చర్చకు పట్టుపట్టాయి. అయితే అన్ని అంశాలపై చర్చ ఉంటుందని స్పీకర్ చెప్పారు. క్వశ్చన్ అవర్ కానివ్వండని కోరారు. సభా నియమ నిబంధనల మేరకు చర్చ ఉంటుందన్నారు.క్వశ్చన్ అవర్‌లో ప్రజలకు సంబంధించిన పలు సమస్యలు, ప్రభుత్వ విభాగాల చర్యలపై ప్రశ్నలకు వీలుంటుంది. ఇది ప్రజలకు అవసరం అని స్పీకర్ తెలిపారు. సభ్యులు ముందు నోటీసు వెలువరించాల్సి ఉంటుంది. దీనిని బట్టి సభ్యులు ఎంతసేపైనా ఏ విషయంపై ఉన్నా చర్చకు అవకాశం ఉంటుందన్నారు. గౌరవ సభ్యులు ఇది క్వశ్చన్ అవర్ అని గుర్తుంచుకుంటే ఈ విధంగా వ్యవహరించడం జరగదన్నారు. కావాలనే రాద్ధాంతానికి దిగి, సభలో కేకలు అరుపులు నినాదాలకు దిగితే ప్రయోజనం లేదన్నారు. నినాదాలకు దిగాలనుకుంటే సభ వెలుపలికి వెళ్లి చేసుకోవచ్చునని హెచ్చరించారు. ప్రతిపక్షాలకు ఆపరేషన్ సింధూర్‌పై చర్చ కావాలనుకుంటే , ముందు క్వశ్చన్ అవర్ సాగాల్సిందే . దీని తరువాత తాను చర్చకు అనుమతిని ఇస్తానని స్పీకర్ చెప్పారు. ప్రభుత్వం అన్ని విషయాలపై సమాధానాలకు సిద్ధంగా ఉందన్నారు. ప్రతిపక్షాలు కూడా చర్చకు సిద్ధం కావాల్సి ఉందన్నారు.

# రాజకీయ యుద్ధాల్లో.. మిమ్మల్ని ఎందుకు వాడుతున్నారు?

**ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దుర్వినియోగమవుతోంది**

**కర్ణాటక సీఎం సిద్ధరామయ్య భార్యకు సమన్ల అంశంలో హైకోర్టు నిర్ణయాన్ని సమర్థించిన సుప్రీం**

**హైకోర్టు తీర్పును సవాల్‌చేసిన కేంద్రాన్ని తప్పుబట్టిన ధర్మాసనం**

**ఈడీ పిటిషన్‌ను కొట్టేసిన సుప్రీంకోర్టు**



బెంగళూరు: కర్ణాటకలో మైసూరు పట్టణాభివృద్ధి ప్రాధికార సంస్థ(ముడా) భూకేటాయింపుల కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌ని దురుద్దేశపూర్వకంగా రంగంలోకి దించారని సర్వోన్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. రాజకీయ ప్రయోజనాల కోసం, ప్రత్యర్థి పార్టీలపై కక్ష సాధింపు కోసం ఈడీని ఎందుకు దుర్వినియోగం చేస్తున్నారని ఈడీ తరఫున హాజరైన అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజుకు సుప్రీంకోర్టు సూటి ప్రశ్నవేసింది. ముడా భూకేటాయింపుల కేసులో కర్ణాటక ముఖ్యమంత్రి, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు సిద్ధరామయ్య భార్య బీఎం పార్వతికి వ్యతిరేకంగా ఈడీ గతంలో జారీచేసిన సమన్లు కొట్టేస్తూ కర్ణాటక హైకోర్టు ఏకసభ్య ధర్మాసనం ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు ధర్మాసనం సోమవారం సమర్థించింది. హైకోర్టు తీర్పును సవాల్‌చేస్తూ ఈడీ దాఖలుచేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌ను సుప్రీంకోర్టు సోమవారం కొట్టేసింది. ఈ సందర్భంగానే సుప్రీంకోర్టు తీవ్రంగా స్పందించింది. "ఈ విషయంలో మేం నోరువిప్పితే బాగోదు. అచ్చం ఇలాగే మహారాష్ట్రలో జరిగిన ఉదంతం మొత్తం మాకు తెలుసు. రాజకీయ యుద్ధాల్లో ఈడీని ఎందుకు ఉపయోగిస్తున్నారు?. ఇలాంటి విపరీత పోకడ వైరస్‌ను దేశవ్యాప్తంగా వ్యాప్తిచేయకండి. ఈడీని ఉసిగొల్పే వికృత క్రీడను దేశమంతటా అమలుచేయకండి. ఎన్నికల వేదికులపై మాత్రమే రాజకీయ యుద్ధాలు చేసుకోండి. ఈ యుద్ధాల్లోకి ఈడీని ఎందుకు దుర్వినియోగం చేస్తున్నారు? మీరు ఇదే ధోరణి కొనసాగిస్తే మేం కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. కేసుల విషయంలో ఈడీ అధికారులు అన్ని పరిధులు దాటి ప్రవర్తిస్తున్నారు" అని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ వినోద్ చంద్రన్‌ల ధర్మాసనం తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది.

**స్వాగతించిన కాంగ్రెస్.. విమర్శించిన బీజేపీ**

ఈడీ వైఖరిని ఎండగడుతూ సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పును కాంగ్రెస్ పార్టీ స్వాగతించింది. ఈడీ%-%బీజేపీ సమష్టిగా చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని సుప్రీంకోర్టు బట్టబయలుచేసిందని కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ రణ్‌దీప్ సూర్జేవాలా అన్నారు. కోర్టు తీర్పు కేంద్రప్రభుత్వానికి చెంపదెబ్బలా తగిలిందని సీఎం సిద్ధరామయ్య వ్యాఖ్యానించారు. ఈడీని రాజకీయ లబ్ధి కోసం దుర్వినియోగం చేస్తున్న ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్‌షాలకు ఈ తీర్పు మేలుకొలుపు అని ఆయన అన్నారు. ముడా కేసులో తమ పోరాటం ఆగదని బీజేపీ స్పష్టంచేసింది. " భూమికి బదులు ప్లాట్ల కేటాయింపుల్లో అక్రమాలు జరగకపోతే వాటిని సీఎం కుటుంబం ఎందుకు మళ్లీ వెనక్కి ఇచ్చేసింది?. వాటిని వాళ్ల వద్దే ఉంచుకోవచ్చుగదా. ఈ అంశంలో మా పోరాటం కొనసాగుతుంది"అని కర్ణాటక అసెంబ్లీలో విపక్షనేత, బీజేపీ నాయకుడు ఆర్.అశోక్ సోమవారం బెంగళూరులో అన్నారు.

**ఏమిటీ ముడా కేసు?**

సిటీ ఇంప్రూవ్‌మెంట్ ట్రస్ట్ బోర్డ్‌గా 1904లో ఏర్పాటై తదనంతరకాలంలో మైసూర్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ(ముడా)గా అవతరించిన సంస్థ ఇప్పుడు భూకేటాయింపుల వివాదంలో కేంద్రబిందువుగా నిలిచింది. కెసెరె గ్రామంలో సీఎం సిద్ధరామయ్య భార్య పార్వతికి 3 ఎకరాల 16 గుంటల భూమి ఉంది. ఈ గ్రామంలో దేవనార్ 3ఫేజ్ లేఅవుట్ కోసం ముడా ఈ భూమిని సేకరించింది. నష్టపరిహారంగా 2021లో మైసూర్‌లోని విజయనగర మూడో, నాలుగో ఫేజ్ లేఅవుట్లలో 38,284 చదరపు అడుగుల విస్తీర్ణంలో 14 ప్లాట్లను కేటాయించింది. అయితే పార్వతి నుంచి తీసుకున్న భూముల కంటే కేటాయించిన ప్లాట్ల విలువ రూ.45 కోట్లు ఎక్కువ అని ఆర్టీఐ కార్యకర్త అబ్రహాం లోకాయుక్త పోలీసులకు ఫిర్యాదుచేయడంతో కేటాయింపుల అంశం వార్తల్లోకెక్కింది. కెసెరె భూమిని పార్వతికి ఆమె సోదరుడు మల్లికార్జున స్వామి 2010 అక్టోబర్‌లో బహుమతిగా ఇచ్చాడు. ప్రభుత్వం సేకరించాక 2014 జూన్‌లో నష్టపరిహారం కోసం పార్వతి దరఖాస్తు చేసుకున్నారు. ప్లాట్ల కేటాయింపుపై సిద్ధూ గతంలోనే స్పష్టతనిచ్చారు. "2014లో నేను సీఎంగా ఉన్నపుడు పరిహారం కోసం దరఖాస్తు చేసుకుంటే సీఎంగా ఉన్నంతకాలం ఆ పరిహారం ఇవ్వడం కష్టమని అధికారులు చెప్పారు. బీజేపీ అధికారంలో ఉన్నపుడు 2021లో మళ్లీ దరఖాస్తు చేసుకుంటే ఈ ప్లాట్లను కేటాయించారు" అని సిద్ధూ అన్నారు. అయితే గతంలో ముడా 50: 50 పేరిట ఒక పథకాన్ని అమలుచేసింది. నిరుపయోగ భూమి తీసుకుంటే వేరే చోట 'అభివృద్ధి చేసిన' స్థలాన్ని కేటాయిస్తారు. ప్రతీ కేటాయింపు ముడా బోర్డు దృష్టికి తేవాలి. అయితే కొందరు ముడా అధికారులతో చేతులు కలిపి, బోర్డు దృష్టికి రాకుండా, పథకంలోని లోపాలను వాడుకుని సిద్ధరామయ్య కుటుంబం ఎక్కువ ప్లాట్లను రాయించుకుందని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. లోపాలున్న పథకాన్ని 2023 అక్టోబర్‌లో రద్దుచేశారు. అయితే తన భూమికి ఎక్కువ విలువ ఉంటుందని రూ.62 కోట్ల నష్టపరిహారం కావాలని సిద్ధరామయ్య ఈఏడాది జూలై నాలుగున డిమాండ్ చేయడం విశేషం. అయితే అసలు ఈ భూమి పార్వతి సోదరుడు మల్లికార్జున స్వామిది కాదని, అక్రమంగా ఫోర్జరీ పత్రాలు సృష్టించి 2004లో తన పేరిట రాయించుకున్నాడని ఆరోపణలున్నాయి.

# సినీ తారలకు ఈడీ పిలుపు

రానా దగ్గుబాటి, ప్రకాశ్‌రాజ్, విజయ్ దేవరకొండ, మంచులక్ష్మిలకు వేర్వేరుగా సోమవారం సమన్లు జారీ చేసింది. బుధవారం రానా దగ్గుబాటి, ఈ నెల 30న ప్రకాశ్‌రాజ్, ఆగస్టు 6న విజయ్ దేవరకొండ, 13న మంచు లక్ష్మిలను విచారణకు హాజరుకావాలని సమన్లలో పేర్కొంది. బెట్టింగ్ యాప్‌లకు ప్రమోషన్ చేయడంలో వారి పాత్ర..ఇందుకు సంబంధించి ఆయా సంస్థలతో కుదుర్చుకున్న ఒప్పందాలు..తీసుకున్న పారితోషుకాల వివరాలు, అందుకు సంబంధించి బ్యాంకు లావాదేవీలు, ఇతర డాక్యుమెంట్లను తీసుకుని హైదరాబాద్‌లోని ఈడీ జోనల్ ఆఫీసులో హాజరుకావాలని సూచించారు. సైబరాబాద్, సూర్యాపేట, పంజగుట్ట, మియాపూర్, విశాఖపట్నంలో లోన్ యాప్‌లపై నమోదైన వేర్వేరు ఎఫ్ఐఆర్‌ల ఆధారంగా ఈడీ ఎన్‌ఫోర్స్‌మెంట్ కేస్ ఇన్‌ఫర్మేషన్ రిపోర్ట్ (ఈసీఐఆర్) రిజిస్టర్ చేసిన విషయం తెలిసిందే. లోన్ యాప్‌లకు ప్రచారకర్తలుగా వ్యవహరించిన నటులు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లు సహా మొత్తం 29 మందిని ఈసీఐఆర్‌లో చేర్చింది.

## బిసిలకు 42% రిజర్వేషన్లు ఇస్తామని మోసం చేశారు: రామచందర్‌రావు

హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం రిజర్వేషన్లు సాధ్యం కాదని తెలిసి బిల్లు తెచ్చారని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు అన్నారు. అసాధ్యమైన పనిని కేంద్రం పైకి నెట్టేస్తున్నారని విమర్శించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ..బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని మోసం చేశారని మండిపడ్డారు. బిజెపి, కేంద్రం ప్రభుత్వంపై నిందలు వేస్తే ఊరుకోము అని హెచ్చరించారు. న్యాయపరమైన సలహాదారులు లేరా తమకు? అని నిలదీశారు. ముస్లింకు 10 శాతం రిజర్వేషన్ తీసేసి బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని, 42 శాతం బిసి రిజర్వేషన్లను తొమ్మిదో షెడ్యూల్ లోకి తీసుకురాలేము అని పేర్కొన్నారు. తొమ్మిదో షెడ్యూల్ లోకి తీసుకురావడానికి సుప్రీం కోర్టు అనుమతించదని చెప్పారు. తొమ్మిదో షెడ్యూల్ లో చేర్చాలని అసెంబ్లీ లో ఎందుకు చెప్పలేదు? అని రామచందర్ రావు ప్రశ్నించారు.

## కేరళ మాజీ సీఎం వెలిక్కకట్టు శంకరన్ అచ్యుతానంద కన్నుమూత

తిరువనంతపురం: ప్రముఖ కమ్యూనిస్టు నేత, కేరళ మాజీ ముఖ్యమంత్రి వెలిక్కకట్టు శంకరన్ అచ్యుతానంద కన్నుమూశారు. ఈ రోజు (సోమవారం, జూలై 21, 2025) త్రివేండ్రంలోని ప్రైవేట్ ఆసుపత్రిలో ఆయన తుదిశ్వాస విడిచారు. 101 ఏళ్ల వయసు కల్గిన అచ్యుతానంద వృద్ధాప్య భారంతో అనారోగ్య సమస్యలతో ఆస్పత్రిలో చేరారు. ఆసుపత్రిలో చేరిన ఆయన చికిత్స పొందుతూ కన్నుమూశారు. ఇక ఆయన 2006 నుండి 2011 వరకు కేరళ ముఖ్యమంత్రిగా సేవలందించారు. 1923లో జన్మించిన అచ్యుతానందన్ సీపీఐఎం స్థాపక సభ్యుల్లో ఒకరు. విపక్ష నాయకుడిగా 15 సంవత్సరాలు పనిచేశారు. ఇది కేరళ అసెంబ్లీ చరిత్రలో అత్యధిక కాలం.

**ఉద్యమాలతో స్ఫూర్తి**

ఓ వైపు క్రియా శీలక రాజకీయాల్లో కొనసాగుతూ.. మరో వైపు పలు ఉద్యమాలు చేశారు. పున్నప్ర-వయలార్ ఉద్యమం, మునార్ భూసేకరణ, లాటరీ మాఫియాపై పోరాటం, ఫిల్మ్ పైరసీపై ఉద్యమాల్లో ప్రముఖ పాత్ర పోషించారు. రాష్ట్ర విద్యా వ్యవస్థలో ఉచితంగా సాఫ్ట్‌వేర్‌ను ప్రవేశపెట్టే ప్రయత్నాలు చేశారు. ఆయన చేసిన ఉద్యమాల కారణంగా 5 ఏళ్ల పాటు జైలు జీవితం, 4.5 సంవత్సరాల పాటు రహస్య జీవితాన్ని గడిపారు

**రాజకీయ జీవితం**

1940లో కమ్యూనిస్టు పార్టీలో చేరారు.1964లో సీపీఐ నుంచి బయటకు వచ్చారు. సీపీఎం స్థాపనలో కీలక పాత్ర పోషించారు. 1985లో పొలిట్ బ్యూరో సభ్యుడిగా నియమితులై, 2009లో పార్టీ అంతర్గత విభేదాల కారణంగా తొలగించబడ్డారు. 2016 తర్వాత ఆరోగ్య సమస్యల కారణంగా రాజకీయాలకు దూరంగా ఉన్నారు. అచ్యుతానందన్ మరణంతో కేరళ రాజకీయ రంగం ఒక గొప్ప నాయకుడిని కోల్పోయింది. ఆయన ధైర్యం, నిబద్ధత, ప్రజల పట్ల ప్రేమ ప్రజల మనసుల్లో చిర స్థాయిగా నిలిచిపోతాయని రాజకీయ ప్రముఖులు కేరళ రాష్ట్రానికి అచ్యుతానందన్ చేసిన సేవల్ని కొనియాడుతున్నారు.

## అన్నవరం దేవేందర్‌కు దాశరథి పురస్కారం

ఉంటాయి. కేదారమ్మ%-%దశరథం దంపతులకు అక్టోబర్ 17, 1962లో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని హుస్నాబాద్ మండలం పోతారం(ఎస్)లో అన్నవరం దేవేందర్ జన్మించారు. ఎంఏ సామాజిక శాస్త్రం చదివిన ఆయన.. జిల్లా పరిషత్‌లో పంచాయతీరాజ్‌శాఖ సూపరింటెండెంట్‌గా పనిచేస్తూ 2020లో ఉద్యోగ విరమణ పొందారు. 'తెలంగాణ యాస, భాషలో కవిత్వం రాస్తున్న నన్ను ప్రభుత్వం గుర్తించి దాశరథి అవార్డు ఇవ్వడం ఆనందంగా ఉంది'అని దేవేందర్ చెప్పారు. 1988లో శ్రీశ్రీ, శివసాగర్, సినారె, ఎన్.గోపి, నందిని సిధారెడ్డిల రచనలు చదివే క్రమంలో ఆయనకు సాహిత్యంపై మక్కువ ఏర్పడింది. ఇప్పటి వరకు 16 పుస్తకాలు వెలువరించారు. ఇందులో 12 కవిత్వాలు, 2 ఆంగ్ల అనువాద కవిత్వం, 2 వ్యాసాల సంపుటిలు ఉన్నాయి. 2001లో 'తొవ్వ'తో తన మొదటి కవితా సంపుటిని వెలువరించారు. 2003లో 'నడక'ద్వితీయ పుస్తకంగా అచ్చయ్యింది. 2005లో మంకమ్మతోట లేబర్ అడ్డా పుస్తకాన్ని ఆవిష్కరించారు. దీనిని డిగ్రీలో పాఠ్యాంశంగా చేర్చారు. 'బుడ్డపర్కలు'నానీలు 2006లో, బొడ్డు మల్లెచెట్టు 2008లో, పొద్దుపొడుపు కవితా సంకలాన్ని 2011లో ఆవిష్కరించారు. 2014లో పొక్కిలి వాకిళ్లు పులకరింత, 2016లో 'బువ్వ కుండ'దీర్ఘ కవితా సంపుటి, 2016లో ఇంటి దీపం, 2018లో వరిగొలుసులు, 2021లో గవాయి, 2022లో జీవన తాత్పర్యం పుస్తకాలను ఆవిష్కరించారు. 2022లో 'మరో కోణం'వ్యాస సంపుటిని, 'ఊరి దస్తూరి'వ్యాస సంపుటి, 2023లో సంచారయాత్ర వ్యాసాల సంకలనం, 2024లో అంతరంగం (వర్తమాన జీవిత చిత్రణ)ను పుస్తకాలను వెలువరించారు. 'పొక్కిలి వాకిళ్ల పులకరింత'కు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం సాహిత్య పురస్కారం లభించింది.'ఊరి దస్తూరి'పుస్తకానికి తెలంగాణ సారస్వత పరిషత్ సాహిత్య పురస్కారం ప్రకటించారు. ఇంకా ఎన్నో పురస్కారాలు ఆయన్ను వరించాయి.

## 22 నిమిషాల్లోనే పాక్ ఉగ్రస్థావరాలను భూ స్థాపితం చేశాం: ప్రధాని మోడీ

వాటి సత్తా నిరూపించుకున్నాయన్నారు. ఆపరేషన్ సిందూర్?తో మన సత్తా ప్రపంచానికి తెలిసిందని.. భారత సైనిక బలాన్ని ప్రపంచ దేశాలు ప్రత్యక్షంగా చూసాయని తెలిపారు. మావోయిస్టు ముక్త్ భారత్?లో ముందడుగు వేశామని, దేశంలో మావోయిజం దాదాపుగా అంతమైందని ప్రదాని చెప్పారు. అనేక ప్రాంతాలను మావోయిస్టుల నీడ నుంచి బయటకు తీసుకొచ్చామని.. వందలాది జిల్లాలు నక్సల్ ఫ్రీ జోన్లుగా మారిపోయాయని ఆయన తెలిపారు. రెడ్ కారిడార్లు గ్రీన్ జోన్లుగా మారుతున్నాని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా వర్షాలు బాగా పడుతున్నాయని.. వర్షాల వల్ల రైతులకు ఎంతో లాభదాయకమని మోడీ అన్నారు. రైతుల జీవితాలు, ఆర్థిక వ్యవస్థ వర్షాలపై ఆధారపడి ఉన్నాయని చెప్పారు. ఈ వర్షాకాల సమావేశాలు ఫలప్రదం కావాలని కోరుకుంటున్నానన్నారు. ఇక, యాక్సియం-4 మిషన్?పై ప్రధాని మోడీ ప్రశంసలు కురిపించారు. అంతరిక్షంలో భారత్ కొత్త చరిత్ర సృష్టించిందని ప్రధాని మోడీ అన్నారు.

# విద్యుత్ వినియోగదారుల గ్రీవేన్స్ డే



మిర్యాలగూడ, జూన్ 21 :-( వార్త మిర్రర్) విద్యుత్ వినియోగదారుల సమస్యలపై మిర్యాలగూడ, సాగర్ నియోజకవర్గం విద్యుత్ వినియోగ సమస్యలపై మిర్యాలగూడ డివిజన్ కార్యాలయం ఆవరణలో ఈనెల 25వ తేదీ శుక్రవారం రోజున ఉదయం 10 గంటల నుండి రెండు గంటల వరకు సి జి ఆర్ ఎఫ్ (కన్స్యూమర్ గ్రీవెన్స్ రెడ్రా సెల్ ఫోరం) రామాంజ నాయక్ సిజిఎం మరియు మెంబర్ ఫైనాన్స్ , వెంకట్ ఎన్ కే కే ఇండిపెండెంట్ నెంబర్ కన్స్యూమర్ గ్రీవెన్స్ రేడ్రా సెల్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహిస్తారని మిర్యాలగూడ డివిజనల్ ఇంజనీర్ ఎం శ్రీనివాసాచారి తెలియజేశారు .సమస్యల పరిష్కారానికి రైతులు, వాణిజ్య, గృహ మరియు ఇతర విద్యుత్తు వినియోగదారులు హాజరయ్యేవారు ఆధార్ కార్డ్ కరెంటు బిల్లుల రసీదులు తీసుకొని రావాలని తెలిపారు.



# కామ్రేడ్ అచ్యుతానందన్ మృతి ఎర్రజెండాకు తీరని లోటు - జూలకంటి రంగారెడ్డి

మిర్యాలగూడ , జూలై 21 :- (వార్త మిర్రర్) : సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు కేరళ మాజీ ముఖ్యమంత్రి విఎస్ అచ్యుతానందన్ అకాల మరణం ఎర్రజెండా కు తీరనిలోటని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. సోమవారం సాయంత్రం స్థానిక సిపిఎం కార్యాలయంలో అచ్యుతానంద చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దగా చదువు లేకపోయినా కార్మిక నాయకుడిగా అంచలంచెలుగా ఎదిగి కేరళ ముఖ్యమంత్రిగా పని చేశారని ఆయన హయాంలో అనేక సంస్కరణలు చేపట్టారని గుర్తు చేశారు. ఊహ వచ్చినాటి నుండి చివరి శ్వాస వరకు ఎర్రజెండా నీడలో పోరాటాలు సాగించాలని చెప్పారు. కేరళ ప్రజలతో అచ్యుతానందన్ ఎంతో ఆప్యాయతగా ఉండేవారని నిత్యం పేద ప్రజల పక్షాన పోరాటాలు సాగించారని చెప్పారు. ఆయన మరణం సిపిఎం పార్టీకి, కేరళ నాయకత్వానికి తీరని లోటు అన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, వన్ టౌన్, టూ టౌన్ కార్యదర్శులు డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, భావండ్ల పాడు, మండల కార్యదర్శులు రవి నాయక్, పాదూరి శశిధర్ రెడ్డి, రొండి శ్రీనివాస్, సీనియర్ నాయకులు సత్యనారాయణ రావు, నాయకులు గుణగంటి రామచంద్రు, కోడిరెక్క మల్లయ్య, పిల్లుట్ల సైదులు, కరిమున్నిసా, అరుణ, పల్లా బిక్షం,నాగేష్, ఆశీర్వాదం, రామారావు తదితరులు పాల్గొన్నారు




# రైతులకు అవసరమైన కాంప్లెక్స్ ఎరువులు,యూరియా అందుబాటులో ఉంచాలి

### ::: రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి

మిర్యాలగూడ , జూలై 21 :-( వార్త మిర్రర్) ప్రస్తుత వానాకాలం సీజన్లో రైతులకు అవసరమైన యూరియా ను అందుబాటులో ఉంచాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక రైతు సంఘం కార్యాలయంలో రైతు సంఘం మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వానకాలం సీజన్ కొనసాగుతుందని రైతులు నారుమళ్ళు పోసుకొని నాట్లు వేసుకునేందుకు సిద్ధంగా ఉన్నారని రైతులకు అవసరమైన యూరియా, డి ఏ పి, అలుగు మందు, కాంప్లెక్స్ ఎరువులను అందుబాటులో వచ్చారని కోరారు. దొడ్డు రకం యూరియాను రైతులకు అందించాలని కోరారు. యూరియా కొరత లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఎమ్మార్పీ ధరలకే యూరియా అమ్మకాలు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఎరువులపై కేంద్ర ప్రభుత్వం సబ్సిడీలు తగ్గించుకోవాలని ప్రయత్నాలు చేస్తుందని ఆ ఆలోచనను విరమించుకుని సబ్సిడీలను పెంచాలన్నారు. ఆయకట్టు పరిధిలోని రైతులు నారుమళ్లు పోసుకుంటున్నారని ప్రభుత్వం వెంటనే ఎడమకాలవకు సాగు నీటిని విడుదల చేయాలని కోరారు. నీటి విడుదల పై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలన్నారు.పెండింగలోవున్న రైతు భరోసాలు వెంటనే విడుదల చేయాలని పెండింగ్లో ఉన్న రైతు రుణమాఫీ ని అమలు చేయాలన్నారు. గ్రామీణ బ్యాంకుల్లో వెనక్కి వెళ్లిన రుణమాఫీ డబ్బులను తిరిగి రైతులకు ఇప్పించి ఇబ్బందులను తొలగించాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షకార్యదర్శులు గోవింద్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, జిల్లా నాయకులు చౌగాని వెంకన్న, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పిల్లుట్ల సైదులు, వస్కుల సూర్యం, బిక్షం, సాయన్న, ఎల్లయ్య పాల్గొన్నారు.



# ఎఐటియుసి నాయకుడు అంజయ్య మృతి

మిర్యాలగూడ జూలై 21:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ మండలం యాదగిరి పల్లి గ్రామంలో ఎఐటియుసి నాయకుడు గువ్వల అంజయ్య గుండెపోటుతో మరణించాడు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ గౌరవ అధ్యక్షుడు బంటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అంజయ్య అనే కార్మికుడు ఆదివారం సాయంత్రం పనికి పోయి వచ్చి ఒంట్లో బాగాలేదని చెప్పగా అతనిని హాస్పిటల్ కు తీసుకొని పోగా అక్కడ వైద్యులు అతను చనిపోయాడని నిర్ధారణ చేసారు. అంజయ్య మరణం, కుటుంబానికి సంఘానికి తీరని లోటని రోజు వారి కూలి పని చేసుకుని కుటుంబాన్ని పోషించుకునేవాడన్నారు. ఏఐటీయూసీ కార్మికులు అంజయ్య పార్థీవ దేహానికి పూలమాలలు వేసి కుటుంబానికి ప్రగాఢ సంతాపం సానుభూతి తెలిపి శ్రద్ధాంజలి ఘటించారు. అంజయ్య కుటుంబాన్ని ఆదుకుంటామని వారన్నారు. కార్యక్రమంలో జలగం వెంకటయ్య, నక్క మట్టయ్య, ఆకిటి హనుమంతు, చెవుల నాగయ్య చోళ సైదులు అచ్చాలు, లింగయ్య, వెంకన్న, మహేష్, జానయ్య, నాగేందర్, రామకృష్ణ, నాగరాజు, అంజయ్య, ప్రతాప్, ప్రవీణ్, రాములు, వెంకటయ్య పాల్గొన్నారు

# పేపర్ ప్లేట్లలో వాడకం వల్ల క్యాన్సర్ వచ్చే అవకాశం : నిపుణులు హెచ్చరిక



శేరిలింగంపల్లి వార్త మిర్రర్ :దీనికి ప్రధాన కారణం, పేపర్ ప్లేట్లలో ఉపయోగించే కొన్ని రసాయనపూతలు. వాటివల్ల కలిగే ప్రమాదాలు మరియు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఇక్కడ వివరంగా ఉన్నాయి. పేపర్ ప్లేట్ల వల్ల క్యాన్సర్ వచ్చే అవకాశంపేపర్ ప్లేట్లు పూర్తిగా కాగితంతో తయారైనప్పటికీ, అవి నీటికి తడవకుండా, జిడ్డుగా కనిపించకుండా చేయడానికి వాటికి ఒక ప్లాస్టిక్ పూత లేదా రసాయన పూత వేస్తారు. ఈ పూతల్లో ఉండే కొన్ని రసాయనాలు ఆరోగ్యానికి హానికరమైనవి. బిస్ఫినాల్-ఏ (బి.పి.ఏ.) మరియు పి.ఎఫ్.ఏ.ఎస్. ఇవి పేపర్ ప్లేట్లకు నీరు, నూనె అంటకుండా చేసేందుకు ఉపయోగించే రసాయనాలు. వేడి ఆహారాన్ని ఈ ప్లేట్లలో వేసినప్పుడు, ఈ రసాయనాలు ఆహారంలోకి చేరే అవకాశం ఉంది. బి.పి.ఏ. మానవ శరీరంలోని ఈస్ట్రోజెన్ వంటి హార్మోన్లను ప్రభావితం చేసి, హార్మోన్ల అసమతుల్యతకు దారితీస్తుంది. ఇది రొమ్ము క్యాన్సర్, ప్రోస్టేట్ క్యాన్సర్ వంటి కొన్ని రకాల క్యాన్సర్లకు దారితీసే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. పి.ఎఫ్.ఏ.ఎస్. అనే రసాయనాలను "ఎప్పటికీ ఉండే రసాయనాలు" అని కూడా అంటారు, ఎందుకంటే అవి పర్యావరణంలో, శరీరంలో చాలా కాలం ఉంటాయి. ఇవి కూడా క్యాన్సర్, థైరాయిడ్ సమస్యలు, రోగనిరోధక శక్తి తగ్గడం వంటి ఆరోగ్య సమస్యలతో ముడిపడి ఉన్నాయి.రంగులు: రంగురంగుల పేపర్ ప్లేట్లలో వాడే రంగులు కూడా కొన్ని రసాయనాలతో కూడి ఉండవచ్చు. ఇవి ఆహారంలో కలిస్తే ఆరోగ్య సమస్యలు తలెత్తవచ్చు. ఈ రసాయనాలు శరీరంలోకి చేరినప్పుడు, కాలక్రమేణా పేరుకుపోయి, కణాలకు హాని కలిగించి, క్యాన్సర్కు దారితీసే ప్రమాదం ఉంది. ముఖ్యంగా పిల్లలు, గర్భిణీ స్త్రీలు ఈ ప్లేట్లను వాడటం వల్ల మరింత ప్రమాదం ఉంటుంది.తీసుకోవాల్సిన జాగ్రత్తలుపేపర్ ప్లేట్ల వాడకం వల్ల కలిగే ఆరోగ్య ప్రమాదాలను తగ్గించడానికి లేదా నివారించడానికి కొన్ని జాగ్రత్తలు తీసుకోవచ్చు:వేడి ఆహారాన్ని నివారించండి: పేపర్ ప్లేట్లలో వేడి వేడి ఆహారాన్ని (కూరలు, సాంబారు, బిర్యానీ వంటివి) వడ్డించడం మానుకోండి. వేడి వల్ల రసాయన పూతలు కరిగి ఆహారంలోకి చేరి, ఆరోగ్య సమస్యలకు దారితీయవచ్చు.నాణ్యతను తనిఖీ చేయండి: ఎప్పుడూ మంచి నాణ్యత గల (ఫుడ్-గ్రేడ్) ప్లాస్టిక్ పూత లేని పేపర్ ప్లేట్లను వాడండి. లేదంటే ప్లాస్టిక్ పూత లేని ప్లేట్లను వాడటం ఉత్తమం.ప్రత్యామ్నాయాలను వాడండి: గాజు, స్టీలు, సిరామిక్ ప్లేట్లు వంటి ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయాలను వాడటం గురించి ఆలోచించండి. మరీ ముఖ్యంగా, పిల్లలు, గర్భిణీ స్త్రీలు వీటిని వాడటం సురక్షితమని నిపుణులు పేర్కొన్నారు.పరిశోధన చేయండి: పేపర్ ప్లేట్ల గురించి ఇంకా వివరాలు తెలుసుకోవడానికి నిపుణులతో సంప్రదించండి.గమనిక: మంచి నాణ్యత గల ప్లేట్లను ఎంచుకోండి. వాటిపై 'ఫుడ్-గ్రేడ్' అని స్పష్టంగా లేబుల్ చేసివుండాలి. ప్రమాదాలకు లోబడి తయారు చేయబడిన ఉత్పత్తులను ఎంచుకోండి.జాతికర్త బలరాం యాదవ్ ప్రముఖ ఆరోగ్య ఆహార సూచికులు హైదారాబాద్ వారు తెలిపారు మన జీవన విధానం లో చాలా మార్పులు వచ్చాయి వాటిల్లో ప్రధానం గా ఈ ప్లాసిక్ మహమ్మారి అది మన జీవనం లో ఒక భాగం గా మారింది ,ప్లాసిక్ తో ఎన్నో అనారోగ్యలు ఉన్నాయి వాటిలో ఎక్కువగా క్యాన్సర్ వస్తుందని ఎన్నో పరిశోధనలు మన కి తెలుపుతున్నాయి , వేడి వేడి ఆహారం ఆ పేపర్ ప్లాట్ లో పెట్టుకొని తిన్నడం వలన జీర్ణం వ్యవస్థ లో పెను మార్పులు వస్తాయి ,ఆ ప్లాస్టిక్ మన లో కి వెళ్లి క్యాన్సర్ కణాలు మరింత బలంగా పెరుగుతాయని మన కి తెలుస్తుంది ,కాబట్టి బయట తిన్నె ముందు బాగా ఆచితూచి ఆలోచించి తినాలి అరిటాకు లో తినడం చాలా ఆరోగ్యంగా ఉంటుంది, మన శరీరానికి కావలసిన పోషకాలు లభిస్తాయి ఎన్నో ఉపయోగాలు ఉన్నాయి కుదిరితే ఎక్కువ అరిటాకు లో భోజనం ,టిఫిన్ వాటివి తినడం చాలా మంచిదనీ బలరాం యాదవ్ తెలిపారు.



# ఎన్నికల్లో గెలవడానికి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

**ఆలేరులో 26న అంబేద్కర్ విగ్రహం వద్ద తెలంగాణ రిపబ్లికన్ పార్టీ నిరాహార దీక్ష.!**

**గత ప్రభుత్వం అందించిన రైతు బీమాను వెంటనే అమలు చేయాలి !**

**మహిళలతోపాటు సీనియర్ సిటిజన్కు ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పించాలి: కందాడి మణిపాల్ రెడ్డి**



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో గెలవడానికి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాల హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు తెలంగాణ రిపబ్లిక్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కందాడి మణిపాల్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ 20 నెలలు గడుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఏ పథకం కూడా సరిగ్గా నిరుపేదలకు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు కందాడి మణిపాల్ రెడ్డిఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని 26 న అంబేద్కర్ విగ్రహం వద్ద తెలంగాణ రిపబ్లికన్ పార్టీ నిరాహార దీక్షఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం అని గొప్పలు చెప్పుకుంటూ గ్రామీణ ప్రాంతాల్లో బస్సులు నడపడం లేదని తెలిపారు, గ్యాస్ సబ్సిడీ అరాకూర అందిస్తున్నారని సరైన నిరుపేదలకు గ్యాస్ సబ్సిడీ అందడం లేదని ఆరోపించారు. 200 యూనిట్ల ఉచిత కరెంటు కూడా సరైన నిరుపేదలకు అందడం లేదని ఇది క్షేత్రస్థాయిలో పరిశీలించాలని తెలిపారు. గత ప్రభుత్వం అందించిన రైతు భీమా ఒక రైతు పేద రైతు చనిపోతే వారికి పది రోజుల్లో ఐదు లక్షల రూపాయలు అందించే వారిని ఈ ప్రభుత్వం రైతు బీమా అందించడం లేదని ఆరోపించారు తక్షణమే రైతు బీమాను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆలేరు నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్లు నిజమైన నిరుపేదలకు అందడం లేదని ఆరోపించారు, కిందిస్థాయి కాంగ్రెస్ నాయకులు ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో డబ్బులు వసూలు చేయడం జరుగుతుందని ఇది సరైనది కాదని ఆరోపించారు ప్రతి ఇంటికి గృహిణి అకౌంట్లో నెలకు 2500/వేస్తామని ఇప్పటివరకు ఈ స్కీం ప్రభుత్వమే మర్చిపోయిందని తెలిపారు. తెల్ల రేషన్ కార్డు దారులకు సన్న బియ్యం పంపిణీ అని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం అసలు దొడ్డిబియాన్నే పాలిష్ చేసి నూకల బియ్యాన్ని పంపిణీ చేస్తున్నారని ఆరోపించారు. కందాడి మణిపాల్ రెడ్డి ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు తెలంగాణ రిపబ్లికన్ పార్టీ ఆలేరు అంబేద్కర్ విగ్రహం వద్ద నిరాహార దీక్ష చేస్తున్నామని తెలిపారు

# కేరళ మాజీ ముఖ్యమంత్రి కామ్రేడ్ వి ఎస్ అచ్చితానందన్ పోరాటాలు చిరస్మరణీయం

### నల్గొండ లోని దొడ్డి కొమురయ్య భవన్లో సంతాప సభ




నల్గొండ జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి : వి ఎస్ అచ్యుతానందన్ స్ఫూర్తి నేటి యువతరానికి మార్క్సిస్టు పార్టీకి శిరోధార్యం అని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి అన్నారు.కేరళ మాజీ ముఖ్యమంత్రి సిపిఎం వ్యవస్థాపక సభ్యులు కామ్రేడ్ వి.ఎస్ అచ్యుతానందన్ కేరళ రాష్ట్రం తిరువనంతపురం సోమవారం సాయంత్రం నాలుగు గంటలకు హాస్పిటల్ లో అనారోగ్యంతో మరణించినారు. వారి చిత్రపటానికి పట్టణంలోని దొడ్డి కొమురయ్య భవన్లో పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. వారి మరణం పట్ల రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా జరిగిన సంతాప సభలో వారు మాట్లాడుతూ 1964 లోసిపిఎం ఏర్పాటు చేసిన సభ్యుల లో వారు ఒకరిని అన్నారు. నాటినుండి తుది శ్వాస విడిచే వరకు నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి పేద మధ్యతరగతి కార్మిక రైతు ఉద్యమాలలో పనిచేస్తూ సమసమాజ నిర్మాణ స్థాపన కోసం ఎంతగానో కృషి చేశారని కొనియాడారు 2006 నుండి 11 వరకు కేరళ ముఖ్యమంత్రిగా పనిచేసి వారి కాలంలో అనేక భూసంస్కరణలు తీసుకువచ్చి వేలాది ఎకరాల భూమి పేదలకు పంపిణీ చేయడం జరిగిందని అని ఉచిత విద్య వైద్యం అందరికీ అందే విధంగా ఎంతగానో కృషి చేశారని అన్నారు . కేరళలో ప్రతిపక్ష నాయకుడిగా 15 సంవత్సరాలు పనిచేస్తూ అధికార ప్రభుత్వానికి ప్రజా సంక్షేమం కోసం అనేక సలహాలు సూచనలు చేశారని అన్నారు స్వాతంత్ర ఉద్యమ కాలంలో బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో జైల్లో నిర్బంధించిన మొక్కవోని దీక్షతో స్వాతంత్ర ఉద్యమం కోసం పనిచేశారని గుర్తు చేశారు . 2007 ఉమ్మడి జిల్లా కోదాడలో జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు వ్యవసాయ కార్మికులకు ఉపాధి హామీ అడవి హక్కుల చట్టం సమాచార హక్కు చట్టం తీసుకురావడంలో కీలక పాత్ర పోషించారని చెప్పారు. ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా నిర్బంధాలు వచ్చిన తుది శ్వాస వరకు పేద ప్రజల పక్షాన పోరాడాలని కొనియాడారు ఆయన సేవలు చిరస్మరణీయమని అలాగే ఆయన ఆశయ సాధన కోసం యావత్ పార్టీ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు ఆయన మరణానికి సిపిఐ ఎం నల్గొండ జిల్లా కమిటీ సంతాపం ఆ రాష్ట్ర కమిటీకి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించింది. ఈ సంతాప సభలో సిపిఎం నాయకులు నారీ ఐలయ్య, పాలడుగు నాగార్జున, బండా శ్రీశైలం, ప్రభావతి, సయ్యద్ హాశం, చినపాక లక్ష్మీనారాయణ, గంజి మురళీధర్, మహమ్మద్ సలీం, పీ నర్సిరెడ్డి, దండెంపల్లి సత్తయ్య, తుమ్మల పద్మ, నలపరాజు సైదులు, మన్నెం బిక్షం, ఆవుట రవీందర్, కొండ వెంకన్న, కుంభం కృష్ణారెడ్డి, కోట్ల అశోక్ రెడ్డి, అద్దంకి నరసింహ, కందుల అశోక్, గుండాల నరేష్, బొల్లు రవీందర్ సర్దార్ అలీ పాలాది కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణకే సిసి కెమెరాల ఏర్పాట్లు





కల్వకుర్తి జూలై 21 వార్త మిర్రర్ ప్రతినిధి:- నేరాల నియంత్రణకై కల్వకుర్తి పట్టణంలోని భగత్ సింగ్ కాలనీలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డీఎస్పీ. సాయిరెడ్డి వెంకటరెడ్డి,సిఐ నాగార్జున,ఎస్సై మాధవరెడ్డి, హాజరయ్యారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ కెమెరాల వల్ల నేరాల నియంత్రణతో ఏదైనా సంఘటనలు జరిగినప్పుడు వ్యక్తులను గుర్తించడం సులభం అవుతుందన్నారు. నూతనంగా సిసి కెమెరాలు ఏర్పాటు చేసినందుకు కాలనీ వాసులకు కృతజ్ఞతలు తెలియజేశారు. నేర పరిశోధనకు ఎంతో ఉపయోగపడతాయని ఒక్క కెమెరా 100 మంది పోలీసులతో సమానమని అందుకే ప్రతి ఒక్కరు సీసీ కెమెరాలు పెట్టించుకోవాలని కోరారు.అదే విధంగా పట్టణంలోని ప్రతి కాలనీకి భగత్ సింగ్ కాలనీ ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు.అంతే కాకుండా దొం గతనాల నివారణలో కెమెరాలు ముఖ్య పాత్ర వహిస్తాయి, ఇవి నిజాన్ని మాత్రమే తెలియ జేస్తాయి. 24 గంటలు కాలనీవాసులను సురక్షితంగా ఉండేలా చూస్తాయి.కెమెరాల ద్వారా 98% ఆక్సిడెంట్, దొంగతనాలు జరగకుండా నివారించవచ్చని పోలీస్ యంత్రంగానికి ఇవి ముఖ్య పాత్ర పోషిస్తాయన్నారు. సైబర్ క్రైమ్ వాట్సాప్ లో ఏపీకే అని వస్తున్నాయి. ఎవరు కూడా దాన్ని ఓపెన్ చేయకండి ఒకవేళ చేసినట్టుయితే మీ డేటా మొత్తం వారి చేతుల్లోకి వెళ్ళిపోతుందన్నారు..ఇలాంటి సైబర్ నేరాల పట్ల ముందే తస్మాత్ జాగ్రత్తగా ఉండాలన్నారు. కలకుర్తి డిఎస్పి సాయి రెడ్డి వెంకట్ రెడ్డి,సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.నాగార్జున,ఎస్సై మాధవరెడ్డి, ఎం.ఈ.ఓ శంకర్ నాయక్,మాజీ సర్పంచ్, కాలనీ అధ్యక్షులు ఎముక జంగయ్య,ఉపాధ్యక్షులు లింగారెడ్డి, జగదీష్,ప్రధాన కార్యదర్శి గోపాల్, కోశాధికారి భూషణ్,కాలనీ గౌరవ సలహా దారులు గోపాల్ రెడ్డి, రాజు,గౌతం చారి హరీష్, సాయి ప్రసాద్ రెడ్డి, చంద్రకళ,అలివేలమ్మ మహబూబీ,అనురాధ, భాగ్యలక్ష్మి,సరిత, ఉషారాణి, కళ, సల్మా,సమంత,రాధా, జ్యోతి,విజయలక్ష్మి,శివాని, శిరీష ,రమాదేవి,మాలతి, ఊర్మిళ, తదితరులు పాల్గొన్నారు.

# దశమి పర్వదినం పురస్కరించు కొని ప్రత్యేక పల్లకి సేవ..

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జులై 21 ఆదివారం (భానువాసరే ) ఆషాడ మాసం, కృష్ణ పక్షం, దశమి పర్వదినం సందర్భంగా శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో ప్రత్యేక పల్లకి సేవ. సూర్య భగవానుని విశిష్టత : ఆదివారం - సూర్య భగవానుని ప్రత్యేక దినంఆదివారం హిందూ సాంప్రదాయంలో సూర్య భగవానుని (సూర్యుని)కి అంకితమైన పవిత్రమైన రోజు. ఈ రోజు సూర్యదేవుని ఆరాధించడం వల్ల ఆరోగ్యము, ఆయుష్మానుభవం, విజయం, ధనం, మరి యు ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉంది.తదియ పర్వదినం పురస్కరించుకొని శ్రీ సూర్య ధన్వ ంతరి దేవాలయములో శ్రీ సూర్య భగ వానుకి, ప్రత్యేక పూజల అనంతరం ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించడం జరిగినది. ఇట్టి కార్యక్రమములో ఫౌండర్ అండ్ ఛైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ట



రాజన్న, ఆర్గనైసింగ్ సెక్రటరీ వోడ్నాల శ్రీనివాస్, ధర్మకర్త భారతాల రాజసాగర్, శ్రీధర్, పెద్ది శ్రీనివాస్, సత్యనారయణ, ప్రవీణ్, రమేష్, అర్చకులు శ్రీశాంత్, నాగరాజు పాల్గొన్నారు.



## ఎఫ్ సి ఐ రైల్వే క్రాసింగ్ వద్ద నిత్యం వాహనాల రాకపోకలకు అంతరాయం

### - ఫ్లై ఓవర్, అండర్ పాస్ నైనా నిర్మించాలి

మిర్యాలగూడ, జూలై 21:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం లగ్రామ శివారులోని ఎఫ్సిఐ రైల్వే క్రాసింగ్ వద్ద కోదాడ- జడ్చర్ల జాతీయ రహదారిపై తరచుగా వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వారంలో ఉదయం 10-30గంటలకు, 12 గంటల సమయంలో రెండు సార్లు రైలు మార్గం మీదుగా గూడ్స్ వ్యాగన్ వెళ్ళగా ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రెండు సందర్భాల్లోనూ మూడు అత్యవసర అంబులెన్సులు ట్రాక్ ట్రాఫిక్ లో చిక్కుకొని రోగులు ఇబ్బందులకు గురి అయ్యాయి. నిత్యం రద్దీగా వుండే లారీ ఓనర్స్ అసోసియేషన్ వద్ద ఎన్హెచ్ 167 కోదాడ- జడ్చర్ల జాతీయ రహదారి రైల్వే క్రాసింగ్ గేట్ వేయడంతో అర గంట వరకు రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుంది. ఇప్పటికైనా రైల్వే అధికారులు, జాతీయ రహదారి నిర్వహణ అధికారులు సమన్వయం చేసుకొని ఎఫ్సిఐ నుండి వీటి పాలెం వరకు భారీ వంతెన గాని, రహదారిపై అండర్ పాస్ నిర్మించాలని బంజారా ఉద్యోగుల సంఘ రాష్ట్ర కన్వీనర్ ఎం.దశరథనాయక్ కోరారు. వాహనాలకు అంతరాయం, అంబులెన్స్ లో వచ్చే రోగులకు ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఆదాబ్ హైదరాబాద్ ఎలక్ట్రానిక్ మీడియా యాదాద్రి భువనగిరి పార్లమెంట్ ఇంచార్జి గా

### ఈదుల కిరణ్ కుమార్ ఎన్నిక



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : ఆదాబ్ హైదరాబాద్ ఎలక్ట్రానిక్ మీడియా టీవీ యాదాద్రి భువనగిరి పార్లమెంట్ ఇంచార్జి గా నూతనంగా నియమితులైన ఈదుల కిరణ్ కుమార్ ఎన్నిక ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీడియా టీవీ లో ప్రజలకు మరియు ప్రభుత్వం కి వారధి గా ఉంటూ, ప్రజ సమస్యలను ప్రతినిత్యం ప్రభుత్వం దృష్టికి, ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకవేళడానికి కృషి చేస్తానని, గ్రామీణ ప్రాంతాల్లోని గాయకులను, కళాకారులను ప్రతిభ ఉన్న ప్రతి ఒక్కరిని వెలుగులోకి తీసుకురావడానికి కృషి చేస్తానని, ఈ అవకాశం ఇచ్చిన ఆదాబ్ హైదరాబాద్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేసారు.



## కాంగ్రెస్ పార్టీలో ప్రతాప్ నగర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు

డిండి ( గుండ్లపల్లి) జూలై 21 వార్త మిర్రర్ : డిండి (గుండ్లపల్లి)మండలం ప్రతాప్ నగర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పులి నారయ్య గ్రామానికి చెందిన 8 వ మాజీ వార్డు సభ్యు లు ఏరదేశి వెంకటయ్య బిఆర్ఎస్ పార్టీ కి రాజీనామా చేసి సోమ వారం నా డు దేవరకొండ పట్టణంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రతాప్ నగర్ గ్రామ మాజీ సర్పంచ్ జర్పుల లక్ష్మీ తిరుపతి ఆధ్వర్యంలో దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిని దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ వారికి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందిస్తున్న ప్రజా ప్రభుత్వానికి నాయకులు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్నారని వారు తెలిపారు. పార్టీలో చేరిన వారిలో మునగపాటి శ్రీనివాస్ చెన్నయ్య పాతుకుల సలేశ్వరం మాడుగుల మల్లేష్ జింకల రాములు బత్తుల రాములు ఏరదేశి లింగయ్య కేతావత్ గోపాల్ పులిజాల నిరంజన్ ఏరదేశి సంతోష్ లింగయ్య పులి శ్రీను అయ్యా యువ నాయకులు పులి మహేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఓయూ పీహెచ్డీ ప్రవేశాల్లో బీసీ రిజర్వేషన్ అమలు చేయాలి..

### కొమ్మనబోయిన సైదులు యాదవ్



సికింద్రాబాద్, వార్త మిర్రర్ జూలై 21 ....ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సామాజిక న్యాయ స్ఫూర్తికి అనుగుణంగా ఓయూ పీహెచ్డీ ప్రవేశాలలో బీసీ రిజర్వేషన్ చట్టం అమలు చేయాలని బీసీ స్టూడెంట్స్ ఫెడరేషన్ , రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమ్మనబోయిన సైదులు యాదవ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఓయూ లో మాట్లాడుతూ డా. బి ఆర్ అంబేద్కర్ ఆశయాల సాధనే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం , సామాజిక న్యాయానికి కట్టుబడి బీసీ కులాల లోని అందరికీ తమ జనాభా దామాషా ప్రకారం విద్య, ఉద్యోగ రంగాల్లో ఎవరి వాటా వారికి దక్కడం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ రిజర్వేషన్ చేయడం జరిగిందని, సీఎం ఆలోచనల మేరకు ఓయూ పీహెచ్డీ ప్రవేశాల్లో బీసీ రిజర్వేషన్ అమలు చేసి బీసీ కులాలలోని విద్యార్థులు అందరికీ న్యాయం చేయాలని ఉస్మానియా యూనివర్సిటీ యంత్రాంగంనీ కోరుతున్నట్టు పేర్కొన్నారు.



## భారీ వర్షాలతో ఊరాట చెందిన రైతులు

మిర్యాలగూడ జూలై 21:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ మండలం, పట్టణంలోని పలు ప్రాంతాల్లో మధ్యాహ్నం నుండి వర్షం పడుతున్నది. ప్రతి రోజు 20 నుండి 30 మిల్లీ మీటర్ల మేర వర్షం కురిసిన ఉక్క పోత తగ్గలేదు. ఉదయం నుండి మబ్బుల్లో ఎండ ఉండి మండి పోతుంది. మధ్యాహ్నం, సాయంత్రం వర్షం పడుతుంది. సోమవారం మధ్యాహ్నం 2 గంటల నుంచి ఒక గంట సేపు భారీ వర్షం పడగా రాత్రి వరకు చిరుజల్లులు కురుస్తూనే ఉన్నాయి. పల్లపు ప్రాంతాల్లో వర్షపు నీరు నిలిచాయి. మొత్తం ఖరీఫ్ సీజన్ సాగుకు వర్షాలు అనుకూలమైనాయి. పాలకులు నల్లగొండ జిల్లాలోని నాగార్జునసాగర్ ఎడమ కాల్వ ఆయకట్టుకు నీరు విడుదల వివక్ష చూపిన దేవుడు కరుణించదాని నారు మడులు ఎండిపోకుండ చేశాడని రైతులు అంటున్నారు. వర్షాలతో రైతులు ప్రజలు ఊరట చెందారు.

# ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పెరిగిన హమాలి రేట్లు

దేవరకొండ జూలై 21 వార్త మిర్రర్ :ఏఐటీయూసీ ఆధ్వర్యంలో దేవరకొండ లోని సిమెంటు దిగుమతి హమాలి రేట్లు పెంచుకోవడం జరిగిందని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి ,జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి తెలిపారు.సోమవారం నాడు దేవరకొండ లోని ప్రజా భవన్ లో జరిగిన సిమెంట్ షాప్ ల యాజమాన్యం మరియు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జరిగిన చర్చల్లో పరస్పర అంగీకారము మేరకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా హమాలిరేట్లూ పెంచుకోవడం జరిగిందని దేవేందర్ రెడ్డి తెలిపారు. రెండు సంవత్సరాలకొకసారి జరిగే అగ్రిమెంట్లో గత లో ఉన్నటువంటి రేట్లపై 16% ఆధనంగా పెంచుకోవడం జరిగినది అన్నారు. ఎగుమతి దిగుమతి హమాలి రేట్ల తో పాటు గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం, సంవత్సరానికి రెండు జతల బట్టలు ఇవ్వాలని తీర్మానించారు. కార్మిక హక్కుల కోసం ఏఐటియుసి అండగా నిలబడి నిరంతరము రాజీలేని సమరశీల పోరాటాలను నిర్వహిస్తుందని అన్నారు. హమాలీ కార్మికులకు సమగ్ర చట్టం రూపొందించి బీమా సౌకర్యం కల్పించాలని ప్రభుత్వానికి కోరారు. ఆసంగటిత రంగ కార్మికులకు సమగ్ర చట్టం లేకపోవడం వల్ల లక్షలాదీ మంది కార్మికులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేస్తారు. సమస్యల పరిష్కారం కోసం కార్మికులు పోరాటాలకు సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ డివిజన్ అధ్యక్షులు నూనె వెంకటేశ్వర్లు,




కోశాధికారి జే వెంకట్రాములు,మండల కార్యదర్శి ఏ మల్లయ్య, సిమెంట్ షాప్ యజమానులు మారుపాక సురేష్ గౌడ్, కుంచకూరి ఆనంద్, నీల బాలస్వామి, బూరుగు రవి కుమార్, హమాలి యూనియన్ అధ్యక్షులు నీల వెంకటయ్య ,కార్యదర్శి గోదాసి కృష్ణయ్య , దోమల వెంకటయ్య, యాదయ్య,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# నిజమైన ఆధ్యాత్మికత సాధించడం ఎలా సాధ్యం?

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జులై 21 ఆధ్యాత్మికతతో నిండిన మహామనీషిగా మారబోయే ముందు మానవతా విలువలున్న మంచి మనిషిగా మారాలి. ఒక భక్తునిగా మారబోయే ముందు లేదా ఆధ్యాత్మిక సాధన ప్రారంభించ ˇబోయే ముందు మానవత్వం ఉన్న మనిషిగా ఎదగాలి. ఆధ్యాత్మిక సాధనకు కావలసిన ప్రాథమిక ఆవశ్య కతలలో కొన్నింటినైనా పాటించనిదే మంచి మనుష్యులుగా నిలదొక్కుకోలేరు. ఒక్కొక్కసారి కొంతమంది చాలా సంస్కార హీనంగా, అసభ్యంగా ప్రవర్తించడం చూస్తుంటాం. అలాగే ఒక్కోసారి పెద్దలే పిల్లచేష్టలను చేయడం చూస్తుంటాం. ఇలా ఎన్నడూ చేయకూడదు. అటువంటి ప్రవర్తనకు స్వస్తి చెప్పాలి. నిజానికి ఆధ్యాత్మికత వలన మన జీవితాలలో ఉత్పన్నమయ్యే సమస్యలు చాలా తక్కువ మన స్వభావంలోనూ, దృక్పథంలో ఉన్న లోపాల వలనే చాలా సమస్యలు కొరకరాని కొయ్యలుగా మారుతున్నాయి. బయటివారికి మనం చాలా మంచివారిగా కనిపించవచ్చు. కానీ ఆ అభిప్రాయం మనతో పాటు ఉంటున్నవారికి కూడా కలగాలి. కొత్తవారికి నవ్వుముఖాన్ని చూపించడం చాలా సులువు! మనల్ని అప్పుడప్పుడు కలిసేవారు. మన పట్ల వెలిబుచ్చే అభిప్రాయాల కంటే, మన తోటివారు చెప్పే మాటలకు మనం ఎక్కువ విలువ ఇవ్వాలి. మనకు ఎంత స్వయం నియంత్రణ ఉంది, ఎంత ఉన్నతిని సాధించాము అన్న విషయాలు మనతో ఉన్నవారికి బాగా తెలుస్తాయి.



అసహనం, దురభిమానం ఉన్న వ్యక్తికి ఆధ్యాత్మికానుభూతులు కలగలేదనీ, కనీసం అతడికి సరైన విశ్వాసం కూడా లేదనీ నిశ్చయంగా చెప్పవచ్చు. నిజమైన విశ్వాసం కలవారు. అందరి పట్ల మంచిగా ఉండగలుగుతారు. ఎవరిపట్లా ఈర్ష్య, అసూయ మొదలైన వాటిని కలిగివుండరు. ఆధ్యాత్మికంగా దంబాచార పరాయణు లైన వారు కపట ప్రవర్తన కలిగి ఉంటారని ఖచ్చితంగా చెప్పవచ్చును. నిజమైన సాధకుడు అన్నివేళలా ఓర్పు, క్షమ మొదలైన గుణాలతో ప్రవర్తించడం నేర్చుకోవాలి. మనం అనుకున్నట్లుగా అన్నీ జరగవు కదా! ఇబ్బందికరమైన పరిస్థితులు, అప్రియమైన సంఘటనలు ఎదురైనప్పుడు ఓరిమితో భరించాలి. ఈ రోజులలో, ధ్యానానికి అనువైన పరిస్థితులు చాలా అరుదని చెప్పక తప్పదు. మీరు ఉన్న పరిస్థితులను, వాతావరణాన్ని వీలైనంత చక్కగా ఉపయోగించుకోండి. వాటితో సామరస్యాన్ని సాధించండి. ఆ సామరస్యం లోపిస్తే మనలో కోపం చోటుచేసుకుంటుంది. ఏ మనిషైనా తన మీద తను కోపం తెచ్చుకున్నాకే, ఇతరులపై కోపం తెచ్చుకుంటాడు. కోపం, ద్వేషం ఒకే కోవకు చెందినవి కాబట్టి, మనల్ని మనం ద్వేషించుకోవడం, ఇతరులను ద్వేషించడం.. ఈ రెండూ తప్పే. మానసిక నిపుణులు కూడా కోపం వలన చాలా దుష్పరిణామాలు కలుగుతాయని నిర్ధారించారు. ఎన్నో ఏళ్ళు ఆధ్యాత్మిక సాధన చేసినా ఏమీ సాధించలేదని చాలామంది ఫిర్యాదు చేస్తుంటారు. వారి దృక్పథాన్ని పరిశీలిస్తే ఒక విషయం తేటతెల్లం అవుతుంది. "నేను ప్రార్థన, జపం, ధ్యానం చేస్తూనే ఉన్నాను. కానీ ఫలితం రావట్లేదు". ఈ విధంగా ఆలోచిస్తూ – సమయాన్నీ, శక్తినీ వృథా చేయకుండా, వాటిని భగవంతుని పైన వెచ్చిస్తే, వారికి ఎంతో మేలు జరిగేది. ఎల్లప్పుడూ 'నాకు ఫలితం రావట్లేదు'. 'నాకు ఫలితం రావట్లేదు' అన్న ఆలోచన వల్ల వారు అహంకారంతో నిండిపోయారని చెప్పవచ్చు. సర్వసాధారణంగా మనం ఒక్కళ్ళమే భక్తులం అని అను కుంటూ ఉంటాము! ఈ విషయంలో జాగ్రత్త వహిస్తూ, అటువంటి అహంకారాన్ని మొగ్గలోనే తుంచివేయాలి. లేకపోతే తర్వాత తర్వాత కష్టమవుతుంది. మన సాధనా ఫలాలను భగవంతునికే వదలివేయాలి. మనం చేసే ప్రతి కార్యాన్నీ భగవదర్పితం చేయాలి. మీరు చేసే ప్రతి పనిని ఏదోవొక మార్గంలో భగవంతునితో అనుసంధానించాలి. ఆయన కోసమే పని చేయండి. మీ బాధ్యతలను చక్కగా నెరవేర్చండి. కానీ ఈ విషయాలన్నింటికీ భగవంతుడే కేంద్ర బిందువు కావాలి. ఈ విధంగా మీరు సాధన చేస్తూవున్నట్ల యితే, అమోఘమైన ఫలితాలను పొందుతారు.

**(తిరుమల శంకర్)**

## అతితక్కువ సమయంలో పేదలకు సంక్షేమాలు అందించి ప్రజాధారణ పొందిన కాంగ్రెస్ ప్రభుత్వం

### ::: ఎమ్మెల్యే బిఎల్ఆర్





మిర్యాలగూడ, జూలై 21:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ప్రజా ప్రభుత్వం గడిచిన 18 నెలల పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే లక్ష్యంగా 18 నెలలు, 18 పథకాలు, 18 రోజులు అనే కార్యక్రమంతో వేములపల్లి లపల్లి మండలం, మిర్యాలగూడ మండలాల్లోని పలు గ్రామాలకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాల కరపత్రాలను అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ గత పదేళ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని సంక్షేమాలు కేవలం ధనవంతులు ఇంకా ధనవంతులు కావడానికే తప్ప పేదలకు చేసింది ఏమి లేదన్నారు. కమిషన్ల కోసం ప్రజా ధనాన్ని వృథా చేసి రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన కేవలం 18 నెలల్లోనే రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను చక్కదిద్దుతూనే మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకై మహిళలకు అనేక సంక్షేమ పథకాలు అందించడంతో పాటు పదేళ్ళుగా వాళ్ళు ఇవ్వలేని రేషన్ కార్డులు అందించిందన్నారు.ప్రతి పేదవాడికి సన్నబియ్యం పంపిణీ చేసిందన్నారు. ఇళ్లు లేని వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూర్ చేసిందన్నారు.రైతు రుణమాఫీ చేసిందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని నిర్ణయించిందన్నారు.అతి తక్కువ కాలంలోనే పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందించి పేదల ప్రభుత్వంగా ప్రజాధారణ పొందిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న సంక్షేమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో మనం వెనకబడిపోయామన్నారు.ప్రతిపక్ష నాయకులు చేస్తున్న దుష్ప్రచారాలను తిప్పి కొట్టలేకపోతున్నారని కార్యకర్తలకు సూచించారు.కాంగ్రెస్ పార్టీ సంక్షేమాలను కరపత్రం ద్వారా గడప గడపకు చేరవేయాలని అన్నారు.కార్యక్రమంలో మండల నాయకులు, గ్రామ శాఖ నాయకులు, కార్యకర్తలు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# నేషనల్ స్టార్ ఎక్స లెన్స్ అవార్డ్ అందుకున్న కరాటే మాస్టర్ చైతన్య

### సినీ నటుడు భానుచందర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న చైతన్య మాస్టర్



దేవరకొండ జూలై 21 వార్తా మిర్రర్ :నేషనల్ స్టార్ ఎక్సలెన్స్ అవార్డు అందుకున్న దేవరకొండ ఆయుష్ కరాటే అకాడమీ మాస్టర్ టి.చైతన్య. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయవాడ నగరంలో ఉజ్జల సరళాదేవి ఫంక్షన్ హాల్ లో నేషనల్ స్టార్ ఏక్స లెన్స్ అవార్డు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ సినీ నటుడు భానుచందర్ హాజరయ్యారు. అనంతరం నవంబర్ 9వ తేదీన తెలంగాణ రాష్ట్రం నల్గొండ జిల్లా దేవరకొండ లో నిర్వహించనున్న నేషనల్ ఆల్ స్టైల్ మార్షల్ ఆర్ట్స్ చాంపియన్షిప్ సంబంధించిన అధికారిక ప్రకటన మరియు ఏవీ ని ఘనంగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రముఖులకు అవార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా దేవరకొండ కు చెందిన ఆయుష్ అకాడమీ మాస్టర్ చైతన్యకు నేషనల్ స్టార్ లెన్స్ అవార్డును సినీ నటుడు భానుచందర్ చేతుల మీదుగా అందుకోవడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ అన్ని విభాగాల్లో శ్రమిస్తున్న మాస్టర్లు యువ ప్రతిభావంతులు నాశనట్స్ అభివృద్ధికి చేసిన విశేష సేవలకు గుర్తింపుగా ఈ అవార్డులు అందించడం చాలా సంతోషకరమైన విషయం అని వారు తెలిపారు. అదేవిధంగా ఆయుష్ కరాటే అకాడమీ ఆఫ్ ఇండియా మార్షల్ ఆర్ట్స్ ఫౌండర్ డైరెక్టర్ శ్రీ చైతన్య మాస్టర్ సేవలు మరువలేను అని వారు అందించిన ఘనతలు చాలా ఉన్నాయని వారు తెలిపారు. ఇలాంటి అవార్డులు యువతకు మంచి ప్రోత్సాహాన్ని ఇస్తాయని ప్రతిభను గుర్తించి గౌరవించడం గొప్ప విషయం అని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు సిఫార్గనేజర్ సిఫు గల్లా రూపస్ ఫౌల్ పాల్గొన్నారు

# జీపు, కారు డ్రైవర్స్ యూనియన్ నూతన కార్యవర్గం



మిర్యాలగూడ , జూలై 21:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ సాగర్ రోడ్ ఎన్టీఆర్ మున్సిపల్ కాంప్లెక్స్ జీప్ కార్ అడ్డా వద్ద జీపు, కారు డ్రైవర్ నూతన కమిటీ ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులు మహమ్మద్ సయీద్. అధ్యక్షులుగా షేక్ సయ్యద్ ఉపాధ్యక్షులుగా షేక్ షఫీ, ప్రధాన కార్యదర్శిగా ఎండి ఖయ్యూం, సహాయ కార్యదర్శిగా ముత్యాల శివ, ప్రచార కార్యదర్శిగా మామిడాల శివ, కోశాధికారిగా బి వినయ్, కార్యవర్గ సభ్యులుగా ఎం.సురేష్, ఎండి రియాజ్, బాలరాజు ఎన్నుకొన్నారు. ఈ సందర్భంగా సయీద్ గత 100 సంవత్సరాల క్రితం కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను కాపాడుకునేందుకు ఎలా పోరాటం చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. అదేవిధంగా మోడీ ప్రభుత్వం కార్పొరేటు వాళ్లకు ఉడగం చేస్తూ కార్మికుల హక్కులను కాలరాసే ప్రయత్నంలో ఉన్నారన్నారు. కార్మిక లోకం యావత్తు మోడీ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. పోరాటాలు లేకుండా ఇప్పటివరకు ఏ హక్కులు సాధించుకోలేదని పోరాటాల ద్వారానే కార్మికుల హక్కులను సాధించుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి ధీరావత్ లింగ నాయక్, ఎండి.అస్గర్అలీ, పట్టేటి వెంకన్న, గోపనాయక్ పాషా పాల్గొన్నారు.

# ఉరి వేసుకుని ఆత్మహత్య
# తండ్రి మృతి పై అనుమానాలు
## పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన కడారి నరేందర్



దేవరకొండ జూలై 21 వార్త మిర్రర్ చింతపల్లి మండలంలోని బద్దవారిగూడెం గ్రామానికి చెందిన కడారి చంద్రయ్య, వయసు 55 సంవత్సరాలు, వృత్తి వ్యవసాయం మరియు గొర్రెల కాపరిగా జీవిస్తున్నాడు. తనకు స్వంతంగా ఉన్న పొలంలో గొర్రెల మందతో ఉండే ఆయన, నిన్న రాత్రి భోజనం చేసిన అనంతరం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సోమ వారం ఉదయం 06:00 గంటల సమయంలో మృతుని కుమారుడు కడారి నరేందర్ పొలం వద్దకు వెళ్లి చూచినప్పుడు, ఆయన తండ్రి వేప చెట్టుకు తాడుతో ఉరివేసుకొని మృతిచెందిన దృశ్యం కనిపించింది. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వగా, సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పంచనామా నిర్వహించి, పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు మృతుని భార్య కడారి ముత్యాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు, కుర్మపల్లి గ్రామానికి చెందిన వారాల రామచంద్రయ్య, వారాల జగదీష్, కనకటి ఈశ్వరమ్మ, వారాల రేణుక, మరియు వారాల రామేశ్వరమ్మ అనే వ్యక్తులు గత కొంత కాలంగా మృతుడిని మానసికంగా వేధిస్తూ, నేరపూరిత కేసులతో బెదిరిస్తూ జైలుకు పంపిస్తామని పలుమార్లు హెచ్చరిస్తూ వచ్చారని, దాంతో మృతుడు జీవితంపై విరక్తి చెంది, బతకలేని పరిస్థితికి వచ్చి, మానసిక ఒత్తిడికి లోనై మృతుడు ఆత్మహత్య చేసుకున్నాడని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఫిర్యాదు ఆధారంగా చింతపల్లి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించబడింది.



## తెలంగాణ లో సామజిక న్యాయం భీమ్ ఆర్మీ తోనే సాధ్యం -
## బి ఏ ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు తీగల శివకుమార్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జూలై 21....ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ ప్రాంగణంలో భీమ్ ఆర్మీ స్టూడెంట్స్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో భీమ్ ఆర్మీ 10 వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా విచ్చేసిన బి ఏ ఎస్ ఎఫ్ అధ్యక్షులు తీగల శివ కుమార్ విచ్చేసి భీమ్ ఆర్మీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్బంగా బి ఏ ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు తీగల శివకుమార్ మాట్లాడుతూ సామజిక , ఆర్థిక, రాజకీయ అసమానతలను నిర్మూలించి సామాజిక తెలంగాణ నీ సాధించటమే భీమ్ ఆర్మీ లక్ష్యం అనీ, అందులో భాగంగా తెలంగాణ లో రానున్న స్థానిక ఎన్నికలలో ఆజాద్ సమాజ్ పార్టీ పోటీ లో ఉంటుంది అనీ అన్నారు. కార్యక్రమం లో జహంగీర్ స్టేట్ మైనారిటీ జనరల్ సెక్రటరీ, షేక్ అమిర్ ఘోష్ మొహాద్ మొయిన్ ,అయేషా సుల్తానా, ఫరిన్ బేగం,శోభన్ బాబు, గడ్డం ప్రవీణ్,అరుణ్ తదితరులు పాల్గొన్నారు.



## జన్మదినోత్సవం సందర్భంగా
## సారథి దాస్ పలువురికి నిత్యవసర సరుకుల పంపిణీ




సికింద్రాబాద్, వార్త మిర్రర్ జూలై 21...సికింద్రాబాద్ అడగుట్ట కు చెందిన సారిథి దాస్ సోమవారం నిరు పేదలైన వికలాంగులు, వృద్ధులకి తనవంతు సహాయ సహకారాలు అందించారు. తాను సంపాదించిన కొంత మేరకు నిరుపేద వికలాంగులకు చేయూతనిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నాడు. ప్రతి నెల పేదలకు నిత్యవసర వస్తువులను అందజేస్తూ సహాయం చేస్తున్నాడు. అందులో భాగంగా సారథి దాస్ తన జన్మదినం సందర్భంగా జిహెచ్ఎంసి కార్మికులకు, వృద్ధులు, వితంతులకు, వికలాంగులకు నిత్యవసర వస్తువుల తో పాటు బ్లాంకెట్సు, చిన్నారులకు స్టేషనరీ బిస్కెట్స్, వెజిటేబుల్స్ పంపిణీ చేశారు.

## బెట్టింగ్ యాప్స్ కేసులో
## బిగ్ ట్విస్ట్.. గూగుల్, మెటాకు ఈడీ నోటీసులు

ఆన్లైన్ బెట్టింగ్ యాప్ కేసులో గూగుల్, మెటాలను విచారించనుంది ఈడీ. ఈ నెల 21న విచారణకు హాజరుకావాలని నోటీసులు జారీ చేసింది. యూట్యూబ్, ఇన్స్టాగ్రామ్, ఫేస్‌బుక్, ఎక్స్, షేర్‌చాట్, స్నాప్‌చాట్ ఇలా ఏ యాప్ ట్రెండింగ్‌లో ఉంటే.. అందులో బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేశారు సెలబ్రిటీలు..హైదరాబాద్, జులై 21: బెట్టింగ్ యాప్స్ కేసులో దర్యాప్తును ఈడీ అధికారులు స్పీడప్ చేశారు. ఇప్పటికే పలువురు సెలబ్రెటీలకు నోటీసులు జారీ చేసిన ఈడీ.. తాజాగా టెక్ దిగ్గజాలు గూగుల్, మెటాకు సమన్లు పంపారు. ఆన్లైన్ బెట్టింగ్ యాప్ కేసులో గూగుల్, మెటాలను విచారించనుంది ఈడీ. ఈ నెల 21న విచారణకు హాజరుకావాలని నోటీసులు జారీ చేసింది. యూట్యూబ్, ఇన్స్టాగ్రామ్, ఫేస్‌బుక్, ఎక్స్, షేర్‌చాట్, స్నాప్‌చాట్ ఇలా ఏ యాప్ ట్రెండింగ్‌లో ఉంటే.. అందులో బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేశారు సెలబ్రిటీలు. ఈ క్రమంలో విచారణలో భాగంగా గూగుల్, మెటాకు ఈడీ అధికారులు నోటీసులు జారీ చేయడం చర్చనీయాంశంగా మారింది.

# గ్లోబల్ మార్కెట్లోకి పోకో ఎఫ్5 ప్రో.. ఇవీ స్పెషిఫికేషన్స్..!



ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ పోకో.. తన ఎఫ్ సిరీస్ 'పోకో ఎఫ్5 ప్రో 5జీ ఫోన్‌ను గ్లోబల్ మార్కెట్లో ఆవిష్కరించింది. ఒక్టాకోర్ క్వాల్ కామ్ స్నాప్ డ్రాగన్ 8o జెన్ 1 ఎస్వోసీ ప్రాసెసర్, 120 హెర్ట్జ్ అమోలెడ్ డిస్ ప్లే విత్ సపోర్ట్ ఫర్ డోల్బీ విజన్ టెక్నాలజీతో వస్తున్నది. ఈ ఫోన్ ట్రిపుల్ రేర్ కెమెరా యూనిట్ కలిగి ఉంటుంది. 5160 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీ విత్ సపోర్ట్ 67 వాట్ల వైర్డ్ టర్బో చార్జింగ్ అండ్ 30 వాట్ల వైర్ లెస్ చార్జింగ్ తో వస్తుంది. పోకో ఎఫ్5 ప్రో 5జీ ఫోన్ 8జీబీ రామ్ విత్ 256 జీబీ ఇంటర్నల్ స్టోరేజీ వేరియంట్ దాదాపు రూ.36,000 (449 డాలర్లు) పలుకుతుంది. 12 జీబీ రామ్ విత్ 256 జీబీ ఇంటర్నల్ స్టోరేజీ వేరియంట్ సుమారు రూ.41,000 (499 డాలర్లు), టాప్ ఎండ్ మోడల్ 12 జీబీ రామ్ విత్ 512 జీబీ ఇంటర్నల్ స్టోరేజీ వేరియంట్ ఫోన్ సుమారుగా రూ.45 వేలు (549 డాలర్లు) పలుకుతుంది. గ్లోబల్ మార్కెట్లో ఎర్లీ బర్డ్ ఆఫర్ కింద ఈ ఫోన్లు 429 డాలర్లు, 449 డాలర్లు, 499 డాలర్లకు లభిస్తాయి. బ్లాక్, వైట్ కలర్ ఆప్షన్లలో ఈ ఫోన్ లభిస్తుంది. ఈ ఫోన్‌ను భారత్ మార్కెట్లో ఎప్పుడు ఆవిష్కరిస్తారన్న సంగతి వెల్లడించలేదు. అయితే, పోకో ఎఫ్5 5జీ ఫోన్ ఇప్పటికే భారత్ మార్కెట్లోకి వచ్చేసింది. 8జీబీ రామ్ విత్ 256 జీబీ ఇంటర్నల్ స్టోరేజీ వేరియంట్ ధర రూ.29,999 పలుకుతున్నది.

### ఇవీ పోకో ఎఫ్5 ప్రో 5జీ స్పెషిఫికేషన్లు

పోకో ఎఫ్5 5జీ ఫోన్‌లో మాదిరిగానే పోకో ఎఫ్5 ప్రో 5జీ ఫోన్‌లో కూడా సిమ్, సాఫ్ట్ వేర్, డిస్ ప్లే స్పెషిఫికేషన్లు ఉంటాయి. డ్యుయల్ (సిమ్) పోకో ఎఫ్5 ప్రో 5జీ ఫోన్ ఆండ్రాయిడ్ 13 బేస్డ్ ఎంఐయూఐ 14 వర్షన్‌పై పని చేస్తుంది. 6.67-అంగుళాల డబ్ల్యూక్యూహెచ్ డీ ం (1,440ఐ3,200 పిక్సెల్స్) ఫ్లో అమోలెడ్ డిస్ ప్లే విత్ 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేట్‌తో వస్తున్నది. 240 హెర్ట్జ్ టచ్ శాంప్లింగ్ రేట్, 1400 నిట్స్ పీక్ బ్రైట్ నెస్ కలిగి ఉంటది. పోకో ఎఫ్5 5జీ ఫోన్ ట్రిపుల్ రేర్ కెమెరా యూనిట్ తో వస్తున్నది. 64-మెగా పిక్సెల్ సెన్సర్, 8-మెగా పిక్సెల్ సెన్సర్ విత్ ఆల్ట్రా వైడ్ లెన్స్, 2-మెగా పిక్సెల్ సెన్సర్ విత్ మాక్రో లెన్స్ కెమెరాలు ఉంటాయి. సెల్ఫీల కోసం 16-మెగా పిక్సెల్ కెమెరా సెన్సర్ ఉంటుంది. పోకో ఎఫ్5 5జీ ఫోన్ మాదిరిగానే కనెక్టివిటీ ఆప్షన్లు ఉంటాయి.

# 200 కోట్లతో జడ్చర్ల ప్లాంట్ విస్తరణ

## ఈటో ఎండీ పవన్ చావలి



హైదరాబాద్, మే 9: రాష్ట్రానికి చెందిన విద్యుత్ ఆటోల తయారీ సంస్థ 'ఈటో' టాప్‌గేర్‌లో దూసుకుపోతున్నది. దేశీయంగా ఈ ఆటోలకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని వచ్చే ఏడాది 10 వేల యూనిట్ల వాహనాలను విక్రయించాలని లక్ష్యం గా పెట్టుకున్నది. ఇందుకోసం జడ్చర్ల వద్ద ఉన్న ప్లాంట్ సామర్థ్యాన్ని రెండింతలు పెంచడానికి రూ.200 కోట్ల మేర పెట్టుబడి పెట్టనున్నట్టు ఈటో మేనేజింగ్ డైరెక్టర్ పవన్ చావలి తెలిపారు. ఇప్పటి వరకు దేశవ్యాప్తంగా 1,500 యూనిట్ల ఆటోలను విక్రయించిన సంస్థ..వీటిలో హైదరాబాద్ రోడ్లపైన 300 వరకు వాహనాలు దూసుకుపోతున్నాయి. ప్రస్తుతం ఈ యూనిట్‌లో నెలకు 300 నుంచి 400 వాహనాలు ఉత్పత్తి అవుతున్నాయి.

### మరో రెండు వాహనాలు

వచ్చే ఏడాదిలోగా మరో రెండు వాహనాలను విడుదల చేయనున్నట్లు ఆయన ప్రకటించారు. దీంట్లో ఏడు సీట్ల కెపాసిటీ కలిగిన ఈ-ఆటోతోపాటు మినీ బస్సు కూడా ఉన్నది. ప్రస్తుతం సంస్థ రూ.3.5 లక్షలు మొదలుకొని రూ.4 లక్షల లోపు ధర కలిగిన ఆటోలను దేశీయంగా విక్రయిస్తున్నది. మరోవైపు, మహిళా సాధికారిత లక్ష్యంగా సంస్థ కీలక నిర్ణయం తీసుకున్నది. మహిళలకు ఉపాధి కల్పించడమే ప్రధాన ధ్యేయంగా హైదరాబాద్‌లో 200 మందికి పైగా మహిళలకు ఈ-ఆటోలు నడపడంపై ప్రత్యేకంగా శిక్షణ కూడా ఇస్తున్నట్టు చెప్పారు. త్వరలో వీరు డ్రైవింగ్ లైసెన్స్ పొంది హైదరాబాద్‌లో ఈ ఆటోలు నడపనున్నారు. ఇప్పటికే ఇలాంటి కార్యక్రమంగా గుజరాత్‌లో చేపట్టింది.

### తెలంగాణ ఈవీ పాలసీ భేష్

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈవీ పాలసీ భేషుగ్గావున్నదని పవన్ వెల్లడించారు. ఇప్పటికే ఇక్కడ దేశీయ, అంతర్జాతీయ సంస్థలు తమ యూనిట్లను నెలకొల్పుతున్నాయని, ముఖ్యంగా ప్రత్యేక క్లస్టర్‌లో వాహనాలు ఉత్పత్తి అవుతున్నాయన్నారు. కాలుష్య ఉద్గారాలను తగ్గించడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఆశాజనకంగా ఉన్నాయని చెప్పారు.

# దివాళా ప్రక్రియలో
# గో ఎయిర్.. స్లాట్స్‌పై టాటా.. ఇండిగో ఫోకస్!





నిధుల కొరతతో స్వచ్ఛంద దివాళా పరిష్కార ప్రక్రియ పిటిషన్ దాఖలు చేసిన ఎయిర్ లైన్స్ 'గోఫస్ట్' ఆస్తులు, లీజ్ హక్కులను సొంతం చేసుకునేందుకు టాటా సన్స్ ఆధీనంలోని ఎయిర్ ఇండియా, ఇండిగో ఎయిర్ లైన్స్ సంప్రదింపులు జరుపుతున్నాయి. దివాళా పరిష్కార ప్రక్రియ కోసం పిటిషన్ వేసినందున టికెట్ల విక్రయాలు నిలిపేయాలని గోఫస్ట్ యాజమాన్యాన్ని డీజీసీఏ ఆదేశించిన సంగతి తెలిసిందే. దీనిపై స్పందించేందుకు గో ఎయిర్, ఎయిర్ ఇండియా ప్రతినిధులు అందుబాటులోకి రాలేదు. ఇండిగో అధికార ప్రతినిధి కూడా ఊహాగానాలపై స్పందించబోమని స్పష్టం చేశారు. గో ఎయిర్ లైన్స్ లెజర్స్‌తో టాటా గ్రూప్, ఇండిగో యాజమాన్యాలు వేర్వేరుగా సంప్రదింపులు జరుపుతున్నాయని. గోఫస్ట్ విమానయాన సంస్థకు న్యూఢిల్లీ, ముంబైతోపాటు వివిధ ఎయిర్ పోర్ట్ ఆపరేటర్ల వద్ద గల ల్యాండింగ్, పార్కింగ్ స్లాట్స్ కోసం ఈ రెండు సంస్థల ప్రతినిధులు సంప్రదిస్తున్నట్లు తెలిసింది. గో ఎయిర్ లైన్స్ లెజర్స్ తమ 36 విమానాలను తిరిగి స్వాధీనం చేయాలని డీజీసీఏ వద్ద ఫైలింగ్ చేయనున్నాయి. వివిధ విమానాశ్రయాల్లో గోఫస్ట్ స్లాట్లను సొంతం చేసుకోవడానికి టాటా ఎయిర్‌ఇండియాతోపాటు న్యూ ఎయిర్ లైన్స్ ఆకాశ ఎయిర్ కూడా సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. గోఫస్ట్ విమానయాన సంస్థ రుణాల పునర్వ్యవస్థీకరణకు యత్నం, సర్వీసుల పునరుద్ధరణ సంక్లిష్టంగా మారాయన్న అభిప్రాయాల నేపథ్యంలో టికెట్ల విక్రయాలు నిలిపేయాలని ఆ సంస్థ యాజమాన్యాన్ని డీజీసీఏ ఆదేశించింది. గో ఎయిర్ విమానాల నిర్వహణకు ఆపరేటింగ్ లైసెన్స్ కొనసాగిస్తుందా.. లేదా? అన్న సంగతి రెండు వారాల్లో తేలనున్నది. గో ఎయిర్ సంస్థకు స్కై హై ఎక్స్ సీవీ లీజింగ్, ఏసీసీ ఎయిర్ క్రాఫ్ట్ లీజింగ్ ఐర్లాండ్, ఎస్ఎంబీసీ ఏవియేషన్ క్యాపిటల్ సంస్థలు ప్రధాన లీజుదారులుగా ఉన్నారు. 2005లో నుస్లీ వాడియా.. గో ఎయిర్ విమానయాన సంస్థను స్థాపించారు. తమ సంస్థ విమానాల్లో వాడుతున్న ప్రాట్ అండ్ విట్నీ ఇంజిన్లు ఊహించిన దానికన్నా వేగంగా దెబ్బ తింటున్నాయని, ముందస్తుగానే మూలన పడుతున్నాయని గో ఎయిర్ తెలిపింది. 2016 నుంచి గత ఫిబ్రవరి వరకు 500కి పైగా ప్రాట్ జీటీఎఫ్ ఇంజిన్లు రీప్లేస్ చేయాల్సి ఉందన్నారు. ఇంజిన్లు అందుబాటులో లేక విమాన సర్వీసులు నిలిపేయడంతో రూ. 10,800 కోట్ల నష్టాల్లో కూరుకున్నది. విడి భాగాల సరఫరాలో అంతరాయం, నూతన వాణిజ్య జెట్ లైనర్ విమానాల కొరతతో మరోసారి గో ఎయిర్ కష్టాలు వెలుగు చూశాయి. గతేడాది కేంద్రం నుంచి ఎయిర్ ఇండియాను స్వాధీనం చేసుకున్న టాటా.. మహారాజకు పూర్వ వైభవం తేవడానికి, విమాన సర్వీసులు పెంచడానికి చర్యలు చేపడుతున్నది. ఇటీవలే ఎయిర్ బస్, బోయింగ్ సంస్థలతో 470 విమానాల కొనుగోలుకు ఒప్పందాలు కుదుర్చుకున్నది. బడ్జెట్ ఆపరేటర్ ఇండిగో మార్చిలో దేశీయంగా 73 లక్షల మంది ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చింది. దేశీయ విమానయాన మార్కెట్లో ఇండిగో దాదాపు 60 శాతం వాటా కలిగి ఉంది.




## రూ.1,440 కోట్ల డీల్, వేదాంత చేతికి మీనాక్షి ఎనర్జీ

హైదరాబాద్, : విద్యుత్ ఉత్పత్తి రంగంలో ఉన్న మీనాక్షి ఎనర్జీని రూ.1,440 కోట్లకు కొనుగోలు చేసేందుకు వేదాంత తాజాగా నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (ఎన్సీఎల్టీ) హైదరాబాద్ బెంచ్ నుంచి ఆమోదం పొందింది. రుణ భారంతో ఉన్న మీనాక్షి ఎనర్జీని విక్రయించడానికి పిలిచిన టెండర్లలో విజయవంతమైన బిడ్డర్‌గా వేదాంతను ఈ ఏడాది జనవరిలో ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరులో మీనాక్షి ఎనర్జీకి 1,000 మెగావాట్ల బొగ్గు ఆధారిత విద్యుత్ ప్రాజెక్టు ఉంది. ఈ పవర్ ప్లాంట్‌ను స్వతంత్ర విద్యుత్ ఉత్పత్తిదారుగా నిర్వహించాలని వేదాంత యోచిస్తోంది. అలాగే వినియోగదారులతో విద్యుత్ కొనుగోలు ఒప్పందాలను కుదుర్చుకోనుంది. కొనుగోలు ప్రక్రియలో భాగంగా రుణదాతలకు ముందస్తుగా రూ.312 కోట్లను వేదాంత చెల్లించనుంది.



## హైదరాబాద్ మార్కెట్లో పెరిగిన ఇళ్ల సరఫరా
## ముఖ్య పట్టణాల్లో మిశ్రమ ధోరణి.. ప్రాప్‌ఈక్విటీ నివేదిక వెల్లడి

న్యూఢిల్లీ: హైదరాబాద్ మార్కెట్లో అమ్ముడుపోని ఇళ్ల సంఖ్య ఈ ఏడాది ఏప్రిల్%--%జూన్ త్రైమాసికంలో 5 శాతం పెరిగి 99,989 యూనిట్లుగా ఉన్నాయి. దేశంలోని తొమ్మిది ముఖ్య పట్టణాల్లో ఇళ్ల అమ్మకాలు ఏప్రిల్%--%జూన్ కాలంలో 1,22,213 యూనిట్లుగా నమోదయ్యాయి. అదే సమయంలో నూతన సరఫరా 1,10,468 యూనిట్లుగానే ఉంది. దీంతో మొత్తం మీద అమ్ముడుపోని ఇళ్ల నిల్వలు తగ్గినట్టు ప్రాప్‌ఈక్విటీ సంస్థ ఓ నివేదిక రూపంలో వెల్లడించింది. తొమ్మిది పట్టణాల్లో కలిపి అమ్ముడుపోని యూనిట్లు 2 శాతం తగ్గి 5,15,169 యూనిట్లుగా ఉన్నాయి. మార్చి త్రైమాసికం చివరికి వీటి సంఖ్య 5,26,914 యూనిట్లుగా ఉంది.